AFA1515 Test Booklet No. 410133

# COMMERCE
# (DEGREE LEVEL)
## Paper-2

| 601 |
|---|
| Series **A** |

***Duration : 150 Minutes*** ***Max. Marks : 150***

## INSTRUCTIONS TO CANDIDATES

1. Please check the Test Booklet immediately on opening and ensure that it contains all the **150** multiple choice questions printed on it.
2. Separate Optical Mark Reader (OMR) Answer Sheet is supplied to you along with the Question Paper Booklet. The OMR Answer sheet consists of two copies i.e., the Original Copy (Top Sheet) and Duplicate Copy (Bottom Sheet). The OMR sheet contains Registered Number/Hall Ticket Number, Subject/Subject Code, Booklet Series, Name of the Examination Centre, Signature of the Candidate and Invigilator etc.
3. If there is any defect in the Question Paper Booklet or OMR Answer Sheet, please ask the invigilator for replacement.
4. Since the answer sheets are to be scanned (valued) with Optical Mark Scanner system, the candidates have to **USE BALL POINT PEN (BLUE/BLACK) ONLY** for filling the relevant blocks in the OMR Sheet including bubbling the answers. Bubbling with Pencil/Ink Pen/ Gel Pen is not permitted in the examination.
5. The Test Booklet is printed in four (4) Series, viz. A or B or C or D. The Series A or B or C or D is printed on the right-hand corner of the cover page of the Test Booklet. Mark your Test Booklet Series in Part C on side 1 of the Answer Sheet by darkening the appropriate circle with **Blue/Black Ball Point Pen.**

Example to fill up the Booklet Series :
If your Test Booklet Series is A, please fill as shown below :

● Ⓑ Ⓒ Ⓓ

*If you have not marked the Test Booklet Series at Part C of side 1 of the Answer Sheet or marked in a way that it leads to discrepancy in determining the exact Test Booklet Series, then, in all such cases, your Answer Sheet will be invalidated without any further notice.*

6. Each question is followed by 4 answer choices. Of these, you have to select one correct answer and mark it on the Answer Sheet by darkening the appropriate circle for the question. If more than one circle is darkened, the answer will not be valued at all. Use Blue/Black Ball Point Pen to make heavy black marks to fill the circle completely. Make **no** other stray marks.


*e.g.* : If the answer for Question No. 1 is Answer choice (2), it should be marked as follows:

1. ① ● ③ ④

*(Continued on back cover page.)*

7. Mark Paper Code and Roll No. as given in the Hall Ticket with Blue/Black Ball Point Pen by darkening appropriate circles in Part A of side 1 of the Answer Sheet. Incorrect/ not encoding will lead to ***invalidation*** of your Answer Sheet.

   ***Example:*** If the Paper Code is 601 and Roll No. is 1309102001, fill as shown below :




8. Please get the signature of the Invigilator affixed in the space provided in the Answer Sheet. An Answer Sheet without the signature of the Invigilator is liable for ***invalidation.*** Candidate should sign in the space provided on the OMR Answer Sheet.

9. Rough work should be done only in the space provided for that purpose in the Question Paper Booklet. No loose sheet of paper will be allowed into the Examination hall.

10. Do not mark answer choices on the Test Booklet. Violation of this will be viewed seriously.

11. In case of any discrepancy between English and Telugu Versions of the questions, English Version of the question shall be treated as final.

12. Use of Calculators, Mathematical Tables, Log Books, Pagers, Cell Phones or any other electronic gadgets is strictly prohibited.

13. The candidate should write the Question Paper Booklet Series Number and sign in the space provided in the Nominal Rolls while ensuring the Bio-data printed against his/her name is correct.

14. No candidate should leave the examination hall until completion of examination time.

15. Before leaving the examination hall, the candidate should handover the original OMR Answer Sheet (top sheet) to the Invigilator and carry the bottom sheet (duplicate) for his/her record, failing which action will be taken for malpractice.

16. The script will not be valued if the candidate :

    (i) Writes the Hall Ticket No. in any other place of OMR sheet, except in the space provided for the purpose.

    (ii) Writes irrelevant matter, including the religious symbols, words, prayers or any communication whatsoever, in any place of the OMR Answer Sheet.

    (iii) Uses other than Blue/Black Ball Point Pen to darken the circles.

    (iv) Forgetting to bubble the Test Booklet series or bubbling the other Test Booklet Series code than supplied to him/her.

    (v) Bubbling the circles incompletely or using ✓ or × in the circles.

    (vi) Using of whitener on the Answer Sheet.

    (vii) If attempts any type of tampering (rubbing the circles with chalk powder/ scratching the circles with razors etc.) on the OMR Answer Sheet.

    (viii) Adopts any method of malpractice.

17. No correspondence will be entertained in this matter by the Commission, if the Answer Sheet of the candidate is invalidated/ rejected due to the above reasons.

## COMMERCE

1. Which one of the following is not an accounting equation ?
   (1) Assets = Equities
   (2) Assets = Outside liabilities + Proprietor's equity
   (3) Assets = Capital – Reserves + Outside liabilities
   (4) Proprietor's equity = Assets – Outside liabilities

   కింది వాటిలో ఏది అకౌంటింగ్ సమీకరణం కాదు ?
   (1) ఆస్తులు = యజమానుల నిధులు
   (2) ఆస్తులు = బయటి అప్పులు + యజమానుల నిధులు
   (3) ఆస్తులు = మూలధనం – రిజర్వులు + బయటి అప్పులు
   (4) యజమానుల నిధులు = ఆస్తులు – బయటి అప్పులు

2. An increase in an asset is recorded on the
   (1) right hand side of its account (2) left hand side of its account
   (3) left hand side of P & L A/c. (4) left hand side of Cash A/c.

   ఒక ఆస్తి పెరుగుదలను
   (1) ఆ ఆస్తి ఖాతా కుడివైపున రాస్తారు (2) ఆ ఆస్తి ఖాతా ఎడమవైపున రాస్తారు
   (3) లాభ నష్టాల ఖాతా ఎడమవైపున రాస్తారు (4) నగదు ఖాతా ఎడమవైపున రాస్తారు

3. Under accrual basis of accounting revenues and expenses are recognized only when they are
   (1) received and paid (2) earned and paid
   (3) earned and incurred (4) received and incurred

   రాబడులను, ఖర్చులను అక్రువల్ బేసిస్ ఆఫ్ అకౌంటింగ్ ప్రకారం గుర్తించేది
   (1) వసూలైనప్పుడు, చెల్లించినప్పుడు (2) ఆర్జించినప్పుడు, చెల్లించినప్పుడు
   (3) ఆర్జించినప్పుడు, ఖర్చు అయినప్పుడు (4) వసూలైనప్పుడు, ఖర్చు అయినప్పుడు

4. Which accounting concept is to be kept in mind while recording transactions ?
   (1) Accounting period (2) Business entity
   (3) Accrual (4) Materiality

   వ్యవహారాలను రికార్డు చేసేటప్పుడు ఏ అకౌంటింగ్ భావనను దృష్టిలో ఉంచుకోవాలి ?
   (1) అకౌంటింగ్ కాలం (2) వ్యాపార అస్తిత్వం
   (3) ప్రాప్తిత (4) మెటీరియాలిటీ

5. Errors disclosed by Trial Balance include
   (1) Errors of Principle (2) Errors of Omission
   (3) Errors of Commission (4) Errors in Posting

   అంకణా వెల్లడించే దోషాలలో ఉండేది
   (1) సిద్ధాంత దోషాలు (2) అకృత దోషాలు
   (3) చేసిన దోషాలు (4) నమోదు దోషాలు

6. Pay-in-slip is used to
(1) draw money from the bank (2) deposit money into the bank
(3) get cheque book from the bank (4) close the account in the bank
పే-ఇన్-స్లిప్ ను దేనికి వాడుతారు ?
(1) బ్యాంకు నుండి డబ్బును తీయడానికి (2) బ్యాంకులో డబ్బును జమ చేయడానికి
(3) బ్యాంకు నుండి చెక్కు పుస్తకాన్ని పొందడానికి (4) బ్యాంకులోని ఖాతాను మూసివేయడానికి

7. Balance as per pass book on 31-10-2015 was ₹ 1,65,000. On verification it was found that a cheque issued on 15-10-2015 for ₹ 15,000 was not presented to the bank. To reconcile the difference
(1) ₹ 15,000 be added to Pass book balance
(2) ₹ 30,000 be added to Pass book balance
(3) ₹ 15,000 be deducted from Pass book balance
(4) ₹ 30,000 be deducted from Pass book balance
31-10-2015 న పాస్ పుస్తకం నిల్వ రూ. 1,65,000. ఖాతాను సరిచూసిన మీదట 15-10-2015 న రూ. 15,000 లకు జారీచేసిన చెక్కు బ్యాంకుకు సమర్పించలేదని వెల్లడైనది. వ్యత్యాసాన్ని సమన్వయ పరచడానికి :
(1) పాస్ పుస్తకం నిల్వకు రూ. 15,000 లు కలపాలి.
(2) పాస్ పుస్తకం నిల్వకు రూ. 30,000 లు కలపాలి.
(3) పాస్ పుస్తకం నిల్వ నుండి రూ. 15,000 లు తగ్గించాలి.
(4) పాస్ పుస్తకం నిల్వ నుండి రూ. 30,000 లు తగ్గించాలి.

8. What is the opening stock, if closing stock is ₹ 70,000; Purchases are ₹ 4,00,000; Direct expenses are ₹ 30,000 and cost of goods sold is ₹ 4,20,000 ?
(1) ₹ 60,000 (2) ₹ 20,000 (3) ₹ 80,000 (4) ₹ 1,20,000
ముగింపు సరుకు రూ. 70,000; కొనుగోళ్ళు రూ. 4,00,000; ప్రత్యక్ష ఖర్చులు రూ. 30,000; అమ్మిన వస్తువుల వ్యయం రూ. 4,20,000. ప్రారంభ సరుకు ఎంత ?
(1) రూ. 60,000 (2) రూ. 20,000 (3) రూ. 80,000 (4) రూ. 1,20,000

9. A credit sale of goods for ₹ 1,00,000 to Rajan has been wrongly passed through the Purchases book. To rectify it
(1) Debit Rajan's A/c. and Credit Sales a/c. with ₹ 1,00,000
(2) Debit Sales A/c. and Credit Rajan's A/c. with ₹ 1,00,000
(3) Debit Sales A/c. and Purchase A/c. with ₹ 1,00,000 each and Credit Rajan's A/c. with ₹ 2,00,000
(4) Debit Rajan's A/c. with ₹ 2,00,000 and Credit Purchases A/c. and Sales A/c. with ₹ 1,00,000 each.
కొనుగోలు పుస్తకంలో, రాజన్‌కు అరువుపై అమ్మిన సరుకు రూ. 1,00,000 ను తప్పుగా నమోదు చేయడమైనది. దీనిని సవరించేందుకు :
(1) రాజన్ ఖాతాను రూ. 1,00,000 తో డెబిట్ చేసి, అమ్మకాల ఖాతాను అదే మొత్తంతో క్రెడిట్ చేయాలి.
(2) అమ్మకాల ఖాతాను రూ. 1,00,000 తో డెబిట్ చేసి, అంతే మొత్తంతో రాజన్ ఖాతాను క్రెడిట్ చేయాలి.
(3) అమ్మకాల ఖాతాను, కొనుగోళ్ళ ఖాతాను కూడా రూ. 1,00,000 తో డెబిట్ చేసి, రాజన్ ఖాతాను రూ. 2,00,000 తో క్రెడిట్ చేయాలి.
(4) రాజన్ ఖాతాను రూ. 2,00,000 తో డెబిట్ చేసి, కొనుగోళ్ళ ఖాతాను, అమ్మకాల ఖాతాను రూ. 1,00,000 తో క్రెడిట్ చేయాలి.

10. Balance Sheet includes the balances of
(1) Nominal A/cs. only (2) Personal A/cs. Only
(3) Real A/cs. only (4) Personal A/cs. and Real A/cs.
ఆస్తి అప్పుల పట్టీలో చూపే ఖాతా నిల్వలు :
(1) నామమాత్రపు ఖాతాలు మాత్రమే (2) వ్యక్తిగత ఖాతాలు మాత్రమే
(3) వాస్తవిక ఖాతాలు మాత్రమే (4) వ్యక్తిగత, వాస్తవిక ఖాతాలు

11. When closing stock is given in Trial Balance, where is it shown in final accounts ?
(1) Credit side of P & L A/c.
(2) Credit side of P & L A/c. and Assets side of B/S
(3) Assets side of B/S
(4) Debit side of P & L A/c.
అంకణాలో ముగింపు సరుకును ఇచ్చినట్లయితే, ముగింపు లెక్కలలో దానిని ఎక్కడ చూపుతారు ?
(1) లాభ నష్టాల ఖాతాలో క్రెడిట్ వైపు
(2) లాభ నష్టాల ఖాతాలో క్రెడిట్ వైపు, ఆస్తి అప్పుల పట్టీలో ఆస్తుల వైపు
(3) ఆస్తి అప్పుల పట్టీలో ఆస్తుల వైపు
(4) లాభ నష్టాల ఖాతాలో డెబిట్ వైపు

12. On 1st April, 2015, the assets and liabilities of Mr. X were :
Cash in hand ₹ 20,000; Buildings ₹ 25,00,000; Furniture ₹ 50,000; Stock of goods ₹ 1,60,000; Amount due to 'Y' ₹ 10,000; Amount due by 'Z' ₹ 30,000 and outstanding salaries ₹ 10,000. Find out capital.
(1) ₹ 27,40,000 (2) ₹ 27,30,000 (3) ₹ 27,00,000 (4) ₹ 27,10,000
1-4-2015 న 'X' ఆస్తి అప్పులు ఈ విధంగా ఉన్నాయి :
చేతిలో నగదు రూ. 20,000; భవనాలు రూ. 25,00,000; ఫర్నిచర్ రూ. 50,000; సరుకు నిల్వ రూ. 1,60,000; 'Y' కి బాకీ రూ. 10,000; 'Z' బాకీ ఉన్నది రూ. 30,000; చెల్లించాల్సిన జీతాలు రూ. 10,000. మూలధనాన్ని కనుగొనండి.
(1) రూ. 27,40,000 (2) రూ. 27,30,000 (3) రూ. 27,00,000 (4) రూ. 27,10,000

13. Existing provision for discount on debtors ₹ 60,000; Discount allowed on debtors ₹ 1,00,000 and Debtors ₹ 8,00,000. If provision for discount on debtors to be maintained is 5% on debtors, what is the amount to be shown in P & L A/c. ?
(1) ₹ 40,000 (2) ₹ 80,000 (3) ₹ 20,000 (4) ₹ 60,000
ప్రస్తుతం ఉన్న ఋణగ్రస్తులపై డిస్కౌంటు ఏర్పాటు రూ. 60,000; ఋణగ్రస్తులపై అనుమతించిన డిస్కౌంటు రూ. 1,00,000; ఋణగ్రస్తులు రూ. 8,00,000. ఋణగ్రస్తులపై డిస్కౌంటు ఏర్పాటు, ఋణగ్రస్తుల మొత్తంపై 5% గా ఉండాలంటే, లాభ నష్టాల ఖాతాలో చూపాల్సిన మొత్తం ఎంత ?
(1) రూ. 40,000 (2) రూ. 80,000 (3) రూ. 20,000 (4) రూ. 60,000

14. A machinery was purchased on 1-10-2011 at a cost of ₹ 10,00,000 and spent ₹ 1,00,000 for its installation. The firm closes its books of account on 31st march every year. What is the amount of depreciation to be charged on 31-3-2013, if the firm charges depreciation at 20% per annum on W.D.V. method ?
(1) ₹ 1,80,000 (2) ₹ 2,00,000 (3) ₹ 1,58,400 (4) ₹ 1,98,000
1-10-2011 న రూ. 10,00,000 కు ఒక యంత్రాన్ని కొని, దానిని అమర్చేందుకు రూ. 1,00,000 ను ఖర్చు చేయడమైంది. సంస్థ తన ఖాతా పుస్తకాలను ప్రతి సంవత్సరం మార్చి 31న ముగిస్తుంది. 31-3-2013 న సంస్థ చార్జి చేసే తరుగుదల మొత్తం, తగ్గింపు నిల్వల పద్ధతి ప్రకారం సంవత్సరానికి 20% చొప్పున చేసినట్లయితే, ఎంత అవుతుంది ?
(1) రూ. 1,80,000 (2) రూ. 2,00,000 (3) రూ. 1,58,400 (4) రూ. 1,98,000

15. A mine was acquired for ₹ 80,00,000 on 1-4-2012. It was thought that the total minerals available would be 16,00,000 tonnes. If 3,00,000 tonnes of minerals were extracted by 31-3-2013, what would be the amount of depreciation ?

(1) ₹ 8,00,000 (2) ₹ 15,00,000 (3) ₹ 9,00,000 (4) ₹ 3,00,000

1-4-2012 న ఒక గనిని రూ. 80,00,000 కు కొనుగోలు చేయడమైనది. దానిలో మొత్తం 16,00,000 ల టన్నుల ఖనిజాలు లభ్యమవుతాయని అంచనా వేయడమైనది. 31-3-2013 నాటికి 3,00,000 టన్నుల ఖనిజాలను వెలికి తీసినట్లయితే, తరుగుదల మొత్తం ఎంత ?

(1) రూ. 8,00,000 (2) రూ. 15,00,000 (3) రూ. 9,00,000 (4) రూ. 3,00,000

16. Under single entry system, capital is ascertained by preparing

(1) B/S (2) P & L A/c.

(3) Statement of Affairs (4) Trial Balance

మూలధనాన్ని కనుగొనేందుకు ఒంటిపద్దు విధానంలో తయారు చేసేది

(1) ఆస్తి అప్పుల పట్టీ (2) లాభ నష్టాల ఖాతా

(3) వ్యవహారాల నివేదిక (4) అంకణా

17. Opening balance of debtors ₹ 60,000; Cash received from debtors ₹ 70,000; returns inwards ₹ 10,000; B/R ₹ 50,000; Bad debts ₹ 5,000 and Credit sales ₹ 1,60,000. Find out closing balance of debtors.

(1) ₹ 85,000 (2) ₹ 70,000 (3) ₹ 80,000 (4) ₹ 75,000

ప్రారంభపు ఋణగ్రస్తులు రూ. 60,000; ఋణగ్రస్తుల నుండి వచ్చిన నగదు రూ. 70,000; అమ్మకాల వాపసులు రూ. 10,000; వసూలు బిల్లులు రూ. 50,000; రాని బాకీలు రూ. 5,000; అరువు అమ్మకాలు రూ. 1,60,000. ఋణగ్రస్తుల ముగింపు నిల్వను కనుగొనండి.

(1) రూ. 85,000 (2) రూ. 70,000 (3) రూ. 80,000 (4) రూ. 75,000

18. Mohan started his business with a capital of ₹ 5,00,000 on 1-4-2014. On 31-3-2015 his assets and liabilities were : cash ₹ 1,65,000; Stock ₹ 2,50,000; Sundry Debtors ₹ 1,48,000 and Sundry Creditors ₹ 70,000. He drew ₹ 80,000 for his personal use. Show the profit or loss of Mohan by the year ended 31-3-2015.

(1) ₹ 1,73,000 (2) ₹ 87,000 (3) ₹ 73,000 (4) ₹ 78,000

1-4-2014 న మోహన్ రూ. 5,00,000 తో వ్యాపారాన్ని ప్రారంభించాడు. 31-3-2015 న అతని ఆస్తి అప్పులు : నగదు రూ. 1,65,000; సరుకు రూ. 2,50,000; వివిధ ఋణగ్రస్తులు రూ. 1,48,000; వివిధ ఋణదాతలు రూ. 70,000; రూ. 80,000 ను ఆ సంవత్సరంలో అతను సొంతానికి వాడుకున్నాడు. 31-3-2015 నాటికి అతడు ఆర్జించిన లాభ నష్టాన్ని తెల్పండి.

(1) రూ. 1,73,000 (2) రూ. 87,000 (3) రూ. 73,000 (4) రూ. 78,000

19. 'X' purchased a truck on hire purchase basis for ₹ 4,00,000 on 1-4-2011 and paid ₹ 1,00,000 on signing the agreement. The balance amount was paid in 3 instalments at the rate of ₹ 1,20,000 per annum. Find out the interest included in first, second and third instalment.

(1) ₹ 10,000; ₹ 20,000; ₹ 30,000 (2) ₹ 30,000; ₹ 20,000; ₹ 10,000

(3) ₹ 20,000; ₹ 20,000; ₹ 20,000 (4) ₹ 15,000; ₹ 20,000; ₹ 25,000

1-4-2011 న 'X' ఒక ట్రక్కును అద్దె కొనుగోలు పద్ధతిలో రూ. 4,00,000 కు కొని, ఒప్పందంపై సంతకం చేసేటప్పుడు రూ. 1,00,000 చెల్లించడమైంది. మిగిలిన మొత్తాన్ని సంవత్సరానికి రూ. 1,20,000 చొప్పున మూడు వాయిదాలలో చెల్లించడమైంది. మొదటి, రెండు, మూడు వాయిదాలలో చెల్లించిన వడ్డీ ఎంత ?

(1) రూ. 10,000; రూ. 20,000; రూ. 30,000 (2) రూ. 30,000; రూ. 20,000; రూ. 10,000

(3) రూ. 20,000; రూ. 20,000; రూ. 20,000 (4) రూ. 15,000; రూ. 20,000; రూ. 25,000

20. Under hire purchase system, the entry to be passed in the books of hire vendor for the interest due from the hire purchaser is
(1) P & L A/c. is debited and interest A/c. is credited.
(2) Hire purchaser A/c. is credited and then Interest A/c. is debited.
(3) Hire purchaser A/c. is debited and Interest A/c. is credited.
(4) Interest A/c. is debited and then Hire purchaser A/c. is credited.
అద్దె కొనుగోలుదారు నుండి రావల్సిన వడ్డీకి అద్దె అమ్మకందారు పుస్తకాలలో, అద్దె కొనుగోలు పద్ధతిలో రాసే పద్దు
(1) లాభనష్టాల ఖాతాను డెబిట్ చేసి, వడ్డీ ఖాతాను క్రెడిట్ చేయడం.
(2) అద్దె కొనుగోలుదారు ఖాతాను క్రెడిట్ చేసి, వడ్డీ ఖాతాను డెబిట్ చేయడం.
(3) అద్దె కొనుగోలుదారు ఖాతాను డెబిట్ చేసి, వడ్డీ ఖాతాను క్రెడిట్ చేయడం.
(4) వడ్డీ ఖాతాను డెబిట్ చేసి, అద్దె కొనుగోలుదారు ఖాతాకు క్రెడిట్ చేయడం.

21. Under instalment purchase system, the ownership of goods passes to the purchaser
(1) only after paying the last instalment.
(2) only after entering into agreement.
(3) only after signing the agreement and making down payment.
(4) only after paying 50% of the cost.
వాయిదా కొనుగోలు పద్ధతిలో కొనుగోలుదారునికి వస్తువుల యాజమాన్య హక్కు బదిలీ అయ్యేది
(1) చివరి వాయిదాను చెల్లించిన తర్వాత
(2) ఒప్పందం చేసుకున్న తర్వాత
(3) ఒప్పందంపై సంతకం చేసి, తక్షణ చెల్లింపు చేసిన తర్వాత
(4) వస్తువుల ధరలో 50% చెల్లించిన తర్వాత

22. In accounts of non-profit organizations, the capital expenditure incurred is shown in
(1) Income & Expenditure A/c.
(2) Income & Expenditure A/c. and B/S
(3) B/S
(4) Capital Fund A/c.
లాభాపేక్ష లేని సంస్థల ఖాతాలలో పెట్టుబడి ఖర్చును చూపేది
(1) ఆదాయ వ్యయాల ఖాతాలో
(2) ఆదాయ వ్యయాల ఖాతా, ఆస్తి అప్పుల పట్టీలలో
(3) ఆస్తి అప్పుల పట్టీలో
(4) మూలధన నిధి ఖాతాలో

23. A club closes its books of account on 31-3-2015. Subscriptions outstanding on 1-4-2014; ₹ 14,000; Subscriptions received during the year ₹ 36,000; Subscriptions receivable for the current year ₹ 24,000 and subscriptions received in advance for the next year ₹ 6,000. Find out the amount of subscriptions chargeable to income and expenditure A/c.
(1) ₹ 40,000 (2) ₹ 68,000 (3) ₹ 36,000 (4) ₹ 44,000
31-3-2015 న ఒక క్లబ్బు తన ఖాతాలను ముగిస్తుంది. 1-4-2014 న రావల్సి ఉన్న చందాలు రూ. 14,000. ఆ సంవత్సరంలో వసూలైన చందాలు రూ. 36,000; ప్రస్తుత సంవత్సరానికి ఇంకనూ వసూలు కావల్సిన చందాలు రూ. 24,000; రాబోయే సంవత్సరానికి ముందుగానే వచ్చిన చందాలు రూ. 6,000. ఆదాయ వ్యయాల ఖాతాకు చార్జి చేసే మొత్తం ఎంత ?
(1) రూ. 40,000 (2) రూ. 68,000 (3) రూ. 36,000 (4) రూ. 44,000

24. Capital Fund at the beginning ₹ 3,00,000; deficit made during the year ₹ 40,000 and membership fee received ₹ 14,000. Membership fee shall be capitalized. Find out the total amount to be shown in the B/S under the head capital fund
(1) ₹ 3,54,000 (2) ₹ 2,74,000 (3) ₹ 3,00,000 (4) ₹ 3,14,000
ప్రారంభంలో ఉన్న మూలధన నిధి రూ. 3,00,000; ఆ సంవత్సరంలో వచ్చిన లోటు రూ. 40,000; వసూలైన సభ్యత్వ రుసుం రూ. 14,000. సభ్యత్వ రుసుమును మూలధనీకరించండి. ఆస్తి అప్పుల పట్టీలో మూలధన నిధి శీర్షిక కింద చూపే మొత్తాన్ని కనుగొనండి.
(1) రూ. 3,54,000 (2) రూ. 2,74,000 (3) రూ. 3,00,000 (4) రూ. 3,14,000

25. The Branch A/c. to be maintained in the books of head office under final account system, is in the nature of
(1) Nominal A/c. (2) Real A/c. (3) Personal A/c. (4) Revenue A/c.
ముగింపు ఖాతా పద్ధతిలో హెడ్ ఆఫీసు పుస్తకాలలో నిర్వహించబడే బ్రాంచి ఖాతా స్వభావం
(1) నామమాత్రపు ఖాతా (2) వాస్తవిక ఖాతా
(3) వ్యక్తిగత ఖాతా (4) రాబడి ఖాతా

26. ABC Ltd. opened a new branch in Hyderabad on 1-4-2014. From the following figures ascertain Profit or loss made by the branch for the year ended 31-3-2015 :
Goods sent to branch ₹ 10,00,000; Sales at branch for cash ₹ 3,20,000; Sales at branch on credit ₹ 6,50,000; Stock at the end of the year at the branch ₹ 2,00,000; Cash received from debtors ₹ 3,60,000 and cash sent to branch for expenses ₹ 1,40,000
(1) ₹ 3,30,000 (2) ₹ 3,90,000 (3) ₹ 60,000 (4) ₹ 30,000
1-4-2014 న ABC లిమిటెడ్ హైదరాబాద్‌లో ఒక కొత్త బ్రాంచిని ప్రారంభించింది. కింది వివరాల ఆధారంగా 31-3-2015 నాటికి బ్రాంచి గడించిన లాభ నష్టాలను కనుగొనండి :
బ్రాంచికి పంపిన సరుకు రూ. 10,00,000; బ్రాంచిలో నగదు అమ్మకాలు రూ. 3,20,000; బ్రాంచిలో అరువు అమ్మకాలు రూ. 6,50,000; సంవత్సరాంతాన బ్రాంచి వద్ద ఉన్న సరుకు రూ. 2,00,000; ఋణగ్రస్తుల నుండి వసూలైన నగదు రూ. 3,60,000; బ్రాంచి ఖర్చుల కోసం పంపిన నగదు రూ. 1,40,000.
(1) రూ. 3,30,000 (2) రూ. 3,90,000 (3) రూ. 60,000 (4) రూ. 30,000

27. Sundry debtors on 1-4-2014 at the branch ₹ 14,00,000; Sundry debtors on 31-3-2015 at the branch ₹ 26,00,000; Credit Sales during the year ₹ 60,00,000. Find out cash received from branch debtors by the head office.
(1) ₹ 74,00,000 (2) ₹ 72,00,000 (3) ₹ 96,00,000 (4) ₹ 48,00,000
1-4-2014 న బ్రాంచి ఋణగ్రస్తులు రూ. 14,00,000; 31-3-2015న బ్రాంచి ఋణగ్రస్తులు రూ. 26,00,000; ఆ సంవత్సరంలో జరిగిన అరువు అమ్మకాలు రూ. 60,00,000. ఋణగ్రస్తుల నుండి హెడ్ ఆఫీసు పొందిన నగదు మొత్తాన్ని కనుగొనండి.
(1) రూ. 74,00,000 (2) రూ. 72,00,000 (3) రూ. 96,00,000 (4) రూ. 48,00,000

28. In departmental accounts the net profit/net loss made by the departments is transferred to
(1) Respective Capital A/c. in the B/S (2) General P & L A/c.
(3) Stock Reserve A/c. (4) Profit before Tax A/c.
విభాగ వ్యవస్థల ఖాతాలలో విభాగాలు పొందిన లాభ నష్టాలను దేనికి బదిలీ చేస్తారు ?
(1) ఆస్తి అప్పుల పట్టీలోని సంబంధిత మూలధన ఖాతాలకు
(2) సాధారణ లాభ నష్టాల ఖాతాకు
(3) స్టాకు రిజర్వు ఖాతాకు
(4) పన్నుకు ముందున్న లాభం ఖాతాకు

29. In Bank A/c. borrowings are shown under

(1) Schedule-2 (2) Schedule-3 (3) Schedule-4 (4) Schedule-5

బ్యాంకు ఖాతాలలో, పొందిన ఋణ మొత్తాలను ఎక్కడ చూపుతారు ?

(1) షెడ్యూల్ - 2 (2) షెడ్యూల్ - 3 (3) షెడ్యూల్ - 4 (4) షెడ్యూల్ - 5

30. From the following information, find out the amount to be shown under Schedule-8 Investments of Bank A/c. :

Govt. Securities ₹ 5,00,000; Shares ₹ 3,00,000; Cash credits ₹ 1,00,000 and bank guarantees ₹ 2,00,000

(1) ₹ 9,00,000 (2) ₹ 8,00,000 (3) ₹ 10,00,000 (4) ₹ 11,00,000

బ్యాంకు ఖాతాలలోని షెడ్యూల్ – 8 పెట్టుబడుల కింది చూపే మొత్తాన్ని కింది సమాచారం ఆధారంగా కనుగొనండి :

ప్రభుత్వ సెక్యూరిటీలు రూ. 5,00,000; వాటాలు రూ. 3,00,000; నగదు క్రెడిట్ లు రూ. 1,00,000; బ్యాంకు గ్యారంటీలు రూ. 2,00,000.

(1) రూ. 9,00,000 (2) రూ. 8,00,000 (3) రూ. 10,00,000 (4) రూ. 11,00,000

31. A and B contributed ₹ 20,000 and ₹ 25,000 respectively as capital. B devotes all his time to the firm. In the absence of agreement, how do they share profits and losses ?

(1) In the ratio of capital

(2) Equally after allowing interest at 6% p.a. on capitals

(3) Equally after allowing salary at the rate of ₹ 6,000 p.m. to 'B'

(4) Equally

A, B లు వరుసగా రూ. 20,000, రూ. 25,000 ను మూలధనంగా సమకూర్చారు. B తన సమయాన్నంతా సంస్థకే కేటాయిస్తాడు. వారి మధ్య ఒప్పందం లేనప్పుడు లాభ నష్టాలను ఏ విధంగా పంచుకుంటారు ?

(1) మూలధన నిష్పత్తిలో

(2) మూలధనంపై సంవత్సరానికి 6% చొప్పున వడ్డీ చెల్లించిన తర్వాత మిగిలిన మొత్తాన్ని సమానంగా

(3) 'B' కి నెలకు రూ. 6,000 చొప్పున జీతం చెల్లించిన తర్వాత ఉన్న మొత్తం సమానంగా

(4) సమానంగా

32. Interest on drawings of a Partner is a

(1) Loss to the firm (2) Gain to the firm

(3) Gain to the partner (4) No loss or no gain to the partner

భాగస్థుడి సొంత వాడకాలపై వడ్డీ

(1) సంస్థకు నష్టం (2) సంస్థకు లాభం

(3) భాగస్థునికి లాభం (4) భాగస్థుడికి లాభం, నష్టం కాదు

33. Under Fixed Capital method, drawings of the partners are debited to

(1) Capital A/c. (2) Drawings A/c. (3) Current A/c. (4) Bank A/c.

స్థిర మూలధన పద్ధతిలో, భాగస్థుల సొంతవాడకాలను దేనికి డెబిట్ చేస్తారు ?

(1) మూలధన ఖాతాలు (2) సొంతవాడకాల ఖాతాలు

(3) కరెంట్ ఖాతా (4) బ్యాంకు ఖాతా

34. A and B are partners sharing profits and losses in 14 : 6 ratio. They admitted C as a partner. A surrendered 2/14 of his shares and B 2/6 of his share to C. Find out the new profit sharing ratio.
A, B అనే భాగస్థులు లాభ నష్టాలను 14 : 6 నిష్పత్తిలో పంచుకుంటున్నారు. 'C' ని వారు భాగస్థునిగా చేర్చుకున్నారు. C కోసం A తన వాటాలో 2/14 వ వంతును, B తన వాటాలో 2/6 వ వంతును వదులుకున్నారు. వారు లాభాలను పంచుకునే కొత్త నిష్పత్తి

(1) 3 : 1 : 1 (2) 4 : 3 : 1 (3) 2 : 1 : 1 (4) 3 : 2 : 1

35. A and B were sharing profits and losses in the ratio of 3 : 2 and admitted C for $\frac{1}{4}$ share. C paid ₹ 1,00,000 towards goodwill and it was withdrawn by both the Partners later. Show the amounts withdrawn by A and B respectively.

(1) ₹ 50,000 and ₹ 50,000
(2) ₹ 50,000 and ₹ 25,000
(3) ₹ 60,000 and ₹ 40,000
(4) ₹ 40,000 and ₹ 60,000

A, B లు 3 : 2 నిష్పత్తిలో లాభ నష్టాలను పంచుకుంటూ, C ని కొత్తగా 1/4 వ వంతు వాటాకు చేర్చుకున్నారు. గుడ్‌విల్ కోసం C రూ. 1,00,000 చెల్లించగా, ఆ మొత్తాన్ని A, B లు తర్వాత సంస్థ నుండి తీసుకున్నారు. A, B లు తీసుకున్న మొత్తాలు వరుసగా ఎంతెంత ?

(1) రూ. 50,000, రూ. 50,000
(2) రూ. 50,000, రూ. 25,000
(3) రూ. 60,000, రూ. 40,000
(4) రూ. 40,000, రూ. 60,000

36. A, B and C are three partners sharing profits and losses in the ratio of 3 : 2 : 1. B retires. A and C decide to share profits and losses in future in 4 : 3 ratio. Calculate gaining ratio.
A, B, C లు భాగస్థులుగా ఉంటూ లాభ నష్టాలను 3 : 2 : 1 నిష్పత్తిలో పంచుకుంటున్నారు. B విరమించుకోగా; A, C లు భవిష్యత్తులో 4 : 3 నిష్పత్తిలో లాభనష్టాలు పంచుకోవాలని నిర్ణయించుకున్నారు. లబ్ధి నిష్పత్తిని లెక్కించండి.

(1) 4 : 3 (2) 3 : 11 (3) 11 : 3 (4) 3 : 1

37. X, Y and Z are partners sharing profits and losses in the ratio of 2 : 2 : 1. Y retires on 31-3-2015 and the goodwill is valued at ₹ 60,000. With what amount the A/cs. are debited or credited, if only the share of Y is recorded ?

(1) Goodwill A/c. Debited with ₹ 12,000 and Y's A/c. credited with ₹ 12,000
(2) Goodwill A/c. Debited with ₹ 24,000 and Y's A/c. credited with ₹ 24,000
(3) Y's A/c. debited with ₹ 12,000 and Goodwill A/c. credited with ₹ 12,000
(4) Y's A/c. debited with ₹ 24,000 and Goodwill A/c. credited with ₹ 24,000

X, Y, Z లు భాగస్థులుగా ఉంటూ లాభ నష్టాలను 2 : 2 : 1 నిష్పత్తిలో పంచుకుంటున్నారు. 31-3-2015 న Y విరమించుకున్నాడు. ఆ రోజున సంస్థ గుడ్‌విల్ ను రూ. 60,000 నిర్ణయించడమైనది. Y వాటా గుడ్‌విల్ ను మాత్రమే రికార్డు చేసిన పక్షంలో ఏయే ఖాతాలను ఎంత మొత్తాలలో డెబిట్, క్రెడిట్ చేస్తారు ?

(1) గుడ్‌విల్‌ను రూ. 12,000 తో డెబిట్ చేసి, అదే మొత్తంతో Y ఖాతాను క్రెడిట్ చేయాలి.
(2) గుడ్‌విల్‌ను రూ. 24,000 తో డెబిట్ చేసి, అదే మొత్తంతో Y ఖాతాను క్రెడిట్ చేయాలి.
(3) Y ఖాతాను రూ. 12,000 తో డెబిట్ చేసి, అదే మొత్తంతో గుడ్‌విల్ ఖాతాను క్రెడిట్ చేయాలి.
(4) Y ఖాతాను రూ. 24,000 తో డెబిట్ చేసి, అదే మొత్తంతో గుడ్‌విల్ ఖాతాను క్రెడిట్ చేయాలి.

38. P, Q and R were sharing profits and losses equally. P decided to retire. On his retirement, it was agreed to reduce the value of debtors by ₹ 30,000 and increase the value of buildings by ₹ 1,00,000 and investments by ₹ 20,000. Find out the profit on revaluation to each of the partners.

(1) ₹ 30,000 (2) ₹ 50,000 (3) ₹ 15,000 (4) ₹ 20,000

P, Q, R లు లాభనష్టాలను సమానంగా పంచుకుంటున్నారు. P భాగస్వామ్యం నుండి విరమించుకోవాలనుకున్నాడు. ఆ సందర్భంలో ఋణగ్రస్తుల విలువను రూ. 30,000 చే తగ్గించి, భవనాల విలువను రూ. 1,00,000 చే పెంచి, అలాగే పెట్టుబడుల విలువను రూ. 20,000 చే పెంచడానికి నిర్ణయించారు. పునర్మూల్యాంకన లాభం ఒక్కొక్కరికి ఎంత వస్తుంది ?

(1) రూ. 30,000 (2) రూ. 50,000 (3) రూ. 15,000 (4) రూ. 20,000

39. The partnership firm compulsorily dissolved under what Section of Partnership Act, 1932 ?

భాగస్వామ్య చట్టం, 1932 లోని ఏ సెక్షన్ ప్రకారం భాగస్వామ్య సంస్థను నిర్బంధంగా మూసివేస్తారు ?

(1) 44 (2) 43 (3) 42 (4) 41

40. Under fixed capital method, entries are not passed in the Capital A/c. of the partners when

(1) Additional capital introduced

(2) Capital withdrawn

(3) Additional capital introduced or part of existing capital withdrawn

(4) Interest on capital charged

స్థిర మూలధన పద్ధతి ప్రకారం భాగస్థుడి మూలధన ఖాతాలో పద్దులు ఎప్పుడు రాయడం జరుగదు ?

(1) అదనపు మూలధనం తెచ్చినప్పుడు

(2) మూలధనాన్ని వాపసు తీసుకున్నప్పుడు

(3) అదనపు మూలధనాన్ని తెచ్చినా లేదా ఉన్న మూలధనంలో కొంత వాపసు తీసుకున్నా

(4) మూలధనంపై వడ్డీ విధించినప్పుడు

41. In the absence of agreement between the Partners, as per the Garner Vs. Murray Case, the loss on account of insolvency of a partner is to be borne by the solvent partners in the ratio of

(1) Profit and Losses (2) Capitals at the beginning of the year

(3) Capitals after dissolution (4) Capitals just before dissolution

భాగస్థుల మధ్య ఒప్పందం లేనప్పుడు, బాగస్థులలో ఒకరు దివాలా తీసినట్లయితే, దాని వలన కలిగిన నష్టాన్ని మిగిలిన భాగస్థులు గార్నర్ Vs. ముర్రే కేసు ప్రకారం ఏ విధంగా భరిస్తారు ?

(1) లాభ నష్టాల నిష్పత్తి

(2) సంవత్సర ప్రారంభంలో ఉన్న మూలధనాల నిష్పత్తి

(3) సంస్థ రద్దు అయిన తర్వాత ఉన్న మూలధనాల నిష్పత్తి

(4) రద్దుకు ముందున్న మూలధనాల నిష్పత్తి

42. If net profit before charging the commission of partner at 5% is ₹ 2,03,910, what is the amount of net profit after charging the commission ?

(1) ₹ 1,94,200 (2) ₹ 2,14,106 (3) ₹ 2,28,213 (4) ₹ 2,26,200

నికర లాభంపై భాగస్థుడి కమీషన్ 5% చొప్పున చార్జి చేయకముందు ఉన్న లాభం రూ. 2,03,910 అయితే, ఆ కమీషన్ చార్జి చేసిన తరువాత ఉండే నికర లాభం ఎంత ?

(1) రూ. 1,94,200 (2) రూ. 2,14,106 (3) రూ. 2,28,213 (4) రూ. 2,26,200

43. In accounts of insurance companies, Schedule-3 is related to

(1) Investments (2) Share Capital
(3) Premium (4) Operating Expenses

ఇన్సూరెన్స్ కంపెనీల ఖాతాలలో షెడ్యూల్ – 3 దేనికి సంబంధించింది ?

(1) పెట్టుబడులు (2) వాటా మూలధనం
(3) ప్రీమియం (4) నిర్వహణ ఖర్చులు

44. Claims by maturity ₹ 1,80,000; Surrender ₹ 35,000; Annuities ₹ 5,000; Auditor's fee ₹ 8,000 and outstanding premium ₹ 16,000. Find out the benefits paid as per Schedule-4 of insurance companies.

(1) ₹ 1,85,000 (2) ₹ 2,28,000 (3) ₹ 2,20,000 (4) ₹ 2,14,000

కాల పరిణతి చెందిన క్లెయిమ్‌లు రూ. 1,80,000; వదులుకున్న మొత్తాలు రూ. 35,000; యాన్యుటీలు రూ. 5,000. ఆడిటర్ల ఫీజు రూ. 8,000; రావలసిన ప్రీమియంలు రూ. 16,000 ఇన్సూరెన్స్ కంపెనీల షెడ్యూల్ – 4 ప్రకారం చెల్లించిన లబ్ధి మొత్తాలు ఎంత ?

(1) రూ. 1,85,000 (2) రూ. 2,28,000 (3) రూ. 2,20,000 (4) రూ. 2,14,000

45. The amount the insurer is willing to pay, if the policy holder is not willing to pay further premiums and give up the policy is known as

(1) Paid up value (2) Surrender value (3) Par value (4) End value

పాలసీదారు తాను చెల్లించాల్సిన ప్రీమియంలను చెల్లించలేని స్థితిలో, ఆ పాలసీని వదులుకున్నట్లయితే, బీమాదారు చెల్లించే మొత్తాన్ని ఏమంటారు ?

(1) చెల్లించిన విలువ (2) వదులుకోలు విలువ (3) సమ విలువ (4) అంత్య విలువ

46. Accounting Standard-6 is related to

(1) Depreciation (2) Debtors
(3) Impairment of Assets (4) Consolidated Financial Statement

అకౌంటింగ్ స్టాండర్డ్ – 6 దేనికి సంబంధించింది ?

(1) తరుగుదల (2) ఋణగ్రస్తులు
(3) ఆస్తుల తగ్గింపు (4) ఏకీకృత ఆర్థిక నివేదికలు

47. Accounting standards are meant for

(1) Simplifying the preparation of A/c.
(2) Giving freedom to the Accountants
(3) Disclosing the assets of the company
(4) Eliminating variation in accounting treatments

అకౌంటింగ్ స్టాండర్డ్ ల ఉద్దేశం

(1) ఖాతాల తయారీని సులభతరం చేయడం
(2) గణకులకు స్వేచ్ఛ నివ్వడం
(3) కంపెనీ ఆస్తులను వెల్లడి చేయడం
(4) గణక విధానాల ఆచరణలోని వ్యత్యాసాలను తొలగించడం

48. X and Y are the two limited companies paying dividends 18% and 15% on their equity share of ₹ 100 each fully paid up. The normal rate of return is 6%. Show the value of each share under yield method.

(1) ₹ 300 and ₹ 250 (2) ₹ 240 and ₹ 180
(3) ₹ 250 and ₹ 320 (4) ₹ 300 and ₹ 240

రూ. 100 విలువ గలిగి పూర్తిగా చెల్లింపైన ఈక్విటీ వాటా పై X, Y కంపెనీలు సంవత్సరానికి వరుసగా 18%, 15% డివిడెండ్లను చెల్లిస్తున్నాయి. సాధారణ రాబడిరేటు 6% అయితే, ప్రతి వాటా విలువను 'ఈల్డ్ పద్ధతి'లో లెక్కించండి.

(1) రూ. 300, రూ. 250 (2) రూ. 240, రూ. 180
(3) రూ. 250, రూ. 320 (4) రూ. 300, రూ. 240

49. Calculate goodwill, if it is to be taken at two years' purchase of the average profit of the last 3 years. The profits for the last 3 years were : ₹ 90,000, ₹ 1,80,000 and ₹ 3,60,000.

(1) ₹ 1,80,000 (2) ₹ 2,10,000 (3) ₹ 4,20,000 (4) ₹ 4,50,000

గత మూడు సంవత్సరాల కొనుగోళ్ళ సగటు లాభం ఆధారంగా గుడ్‌విల్ విలువను లెక్కించండి. గత మూడు సంవత్సరాల లాభాలు : రూ. 90,000; రూ. 1,80,000; రూ. 3,60,000.

(1) రూ. 1,80,000 (2) రూ. 2,10,000 (3) రూ. 4,20,000 (4) రూ. 4,50,000

50. A Ltd. company purchased assets worth ₹ 3,80,000 from Raju Brothers and issued shares of ₹ 10 each fully paid in satisfaction of their claim. If shares are issued at a discount of 5%, find out number of shares to be issued.

రాజు బ్రదర్స్ నుండి A లిమిటెడ్ రూ. 3,80,000 కు ఆస్తులను కొనుగోలు చేసి దానికి ప్రతిఫలంగా ఒక్కొక్కటి రూ. 10 విలువ గలిగి పూర్తిగా చెల్లింపైన వాటాలను జారీ చేసింది. వాటాలను 5% డిస్కౌంటుతో జారీచేసినట్లయితే, అలా జారీ చేసిన వాటాల సంఖ్య ఎంత ?

(1) 38,000 (2) 40,000 (3) 42,000 (4) 44,000

51. The balance of shares Forfeited A/c. after adjusting the loss on reissues of forfeited shares, is transferred to

(1) Share Capital A/c. (2) Share Premium A/c.
(3) P & L A/c. (4) Capital Reserve A/c.

జప్తు చేసిన వాటాలను తిరిగి జారీ చేసిన తర్వాత వచ్చే నష్టాన్ని వాటాల జప్తు ఖాతాకు సర్దుబాటు చేసిన తర్వాత మిగిలి వుండే నిల్వను దేనికి మళ్ళిస్తారు ?

(1) వాటా మూలధనం ఖాతా (2) వాటా ప్రీమియం ఖాతా
(3) లాభనష్టాల ఖాతా (4) మూలధన రిజర్వు ఖాతా

52. If a company issues debentures at par and redeemable at premium the account to be credited on redemption is

(1) Debentures A/c. (2) Premium on issue of Debentures A/c.
(3) Bank A/c. (4) Loss on issue of Debentures A/c.

ఒక కంపెనీ డిబెంచర్లను సమమూల్యానికి జారీచేసి, ప్రీమియంతో విమోచనం చేసినట్లయితే, విమోచన సమయంలో క్రెడిట్ చేయబడే ఖాతా ఏది ?

(1) డిబెంచర్ల ఖాతా (2) డిబెంచర్ల జారీపై ప్రీమియం ఖాతా
(3) బ్యాంకు ఖాతా (4) డిబెంచర్ల జారీపై నష్టం ఖాతా

53. Premium on redemption of Debentures A/c. represents
(1) An assets (2) A liability (3) A capital gain (4) A profit
డిబెంచర్ల విమోచనంపై ప్రీమియం అనేది
(1) ఒక ఆస్తి (2) ఒక ఋణ బాధ్యత
(3) మూలధన లాభం (4) లాభం

54. In the B/S of a company, under what head the item "proposed dividends" is shown ?
(1) Reserves & Surplus (2) Share capital
(3) Current liabilities and provisions (4) Unsecured loans
కంపెనీ ఆస్తి అప్పుల పట్టీలో 'ప్రతిపాదిత డివిడెండ్లను ' ఏ శీర్షిక కింద చూపుతారు ?
(1) రిజర్వులు, మిగుళ్ళు (2) వాటా మూలధనం
(3) ప్రస్తుత బాధ్యతలు, ఏర్పాట్లు (4) హామీలేని ఋణాలు

55. Bonus shares are issued to
(1) Conserve cash resources (2) Increase the number of shareholders
(3) Write off accumulated losses (4) Get rid of debt
బోనస్ వాటాలను జారీచేయడంలో ఉద్దేశం
(1) నగదు మొత్తాలను సంరక్షించుకోవడం (2) వాటాదార్ల సంఖ్యను పెంచడం
(3) పేరుకుపోయిన నష్టాలను రద్దు చేయడం (4) ఋణాన్ని వదిలించుకోవడం

56. On what basis gross profit be allocated between the pre-and-post incorporation periods ?
(1) Opening stock (2) Sales (3) Closing stock (4) Bad debts
సమోదుకు ముందు, ఆ తర్వాత కాలాలకు స్థూల లాభాన్ని ఏ ప్రాతిపదికపై కేటాయిస్తారు ?
(1) ప్రారంభ సరుకు (2) అమ్మకాలు (3) ముగింపు సరుకు (4) రాని బాకీలు

57. In the case of amalgamation, purchase consideration is paid by
(1) transferee company to the transferor company
(2) transferee company to the creditors of transferor company
(3) transferor company to the transferee company
(4) transferor company to the employees of transferee company
సంయోగం సందర్భంలో కొనుగోలు ప్రతిఫలాన్ని చెల్లించేది
(1) బదిలీ పొందిన కంపెనీ బదిలీ అవుతున్న కంపెనీకి
(2) బదిలీ పొందిన కంపెనీ బదిలీ అవుతున్న కంపెనీ ఋణదాతలకు
(3) బదిలీ అవుతున్న కంపెనీ బదిలీ పొందిన కంపెనీకి
(4) బదిలీ అవుతున్న కంపెనీ బదిలీ పొందిన కంపెనీ ఉద్యోగులకు

58. In order to close the accounts of assets, the transferor company transfers them to Realization A/c. at :
(1) their original value (2) their market value
(3) their agreed value (4) their book value
ఆస్తుల ఖాతాలను ముగించేందుకు, బదిలీ అవుతున్న కంపెనీ వారి విలువలను పరిష్కార ఖాతాకు బదిలీ చేసేది
(1) వాటి అసలు విలువకు (2) వాటి మార్కెట్ విలువకు
(3) వాటి ఒప్పందపు విలువకు (4) వాటి పుస్తకపు విలువకు

59. At the time of amalgamation, the debit balance of P & L A/c. of transferor company is transferred to
(1) Realisation A/c. (2) Equity Shareholders' A/c.
(3) Bank A/c. (4) Provisions A/c.
సంయోగ సందర్భంలో, బదిలీ అవుతున్న కంపెనీ లాభనష్టాల ఖాతా డెబిట్ నిల్వను దేనికి బదిలీ చేస్తారు ?
(1) పరిష్కార ఖాతా (2) ఈక్విటీ వాటాదార్ల ఖాతా
(3) బ్యాంకు ఖాతా (4) ఏర్పాట్ల ఖాతా

60. In internal reconstruction of a company, the Capital Reduction A/c. is utilized to write off
(1) Fictitious assets only
(2) Accumulated losses only
(3) Both fictitious assets and accumulated losses
(4) Debit balance of P & L A/c. only
కంపెనీ అంతర్గత పునర్నిర్మాణంలో, మూలధన తగ్గింపు ఖాతా మొత్తాన్ని దేనిని రద్దు చేసేందుకు వినియోగిస్తారు ?
(1) కృత్రిమ ఆస్తులను మాత్రమే
(2) పేరుకు పోయిన నష్టాలు మాత్రమే
(3) కృత్రిమ ఆస్తులు మరియు పేరుకు పోయిన నష్టాలు
(4) లాభ నష్టాల ఖాతా డెబిట్ నిల్వ మాత్రమే

61. The costs which are traceable to products or jobs are known as
(1) Direct Material (2) Direct Labour (3) Direct Costs (4) Indirect Costs
వస్తువులను లేదా జాబ్‌లతో గుర్తించగలిగే వ్యయాలను ఏమంటారు ?
(1) ప్రత్యక్ష మెటీరియల్ (2) ప్రత్యక్ష లేబర్
(3) ప్రత్యక్ష వ్యయాలు (4) పరోక్ష వ్యయాలు

62. Cost of Production is ascertained by adding
(1) All direct costs
(2) All direct costs and factory overheads
(3) All direct costs, and selling and distribution overheads
(4) All direct costs, factory overheads and administration overheads
ఉత్పత్తి వ్యయాన్ని కనుగొనేందుకు కలుపాల్సినవి
(1) ప్రత్యక్ష వ్యయాలన్నీనూ
(2) ప్రత్యక్ష వ్యయాలు, ఫ్యాక్టరీ ఓవర్‌హెడ్స్
(3) ప్రత్యక్ష వ్యయాలు; అమ్మకం, పంపిణీ వ్యయాలు
(4) ప్రత్యక్ష వ్యయాలు అన్నీనూ, ఫ్యాక్టరీ ఓవర్‌హెడ్స్, పరిపాలన ఓవర్‌హెడ్స్

63. The method of output costing is followed, where production is related to

(1) Single product only
(2) Single product or two or three types of similar products
(3) Multiple products
(4) Several processes of a single product only

అవుట్‌పుట్ కాస్టింగ్ పద్ధతిని దేనికి సంబంధించిన ఉత్పత్తిలో ఉపయోగిస్తారు ?

(1) ఒకే వస్తువు
(2) ఒక వస్తువు లేదా ఒకే రకమైన రెండు, లేదా మూడు వస్తువులకు
(3) బహుళ వస్తువులు
(4) ఒకే వస్తువుకు గల వివిధ ప్రక్రియలు మాత్రమే

64. Fixed cost ₹ 2,50,000; Variable cost ₹ 5 per unit; selling price ₹ 8 per unit and output 1,20,000 units. Find out profit.

(1) ₹ 6,00,000 (2) ₹ 1,40,000 (3) ₹ 1,10,000 (4) ₹ 1,00,000

స్థిర వ్యయం రూ. 2,50,000; యూనిట్ ఒక్కంటికి చర వ్యయం రూ. 5; యూనిట్ ఒక్కంటికి అమ్మకం ధర రూ. 8; ఉత్పత్తి మొత్తం 1,20,000 యూనిట్లు. లాభాన్ని కనుగొనండి.

(1) రూ. 6,00,000 (2) రూ. 1,40,000 (3) రూ. 1,10,000 (4) రూ. 1,00,000

65. P/V Ratio is 60% and marginal cost of the product is ₹ 100. What will be the selling price ?

(1) ₹ 200 (2) ₹ 250 (3) ₹ 225 (4) ₹ 150

P/V రేషియో 60%, వస్తువు ఉపాంత వ్యయం రూ. 100. అమ్మకం ధర ఎంత ?

(1) రూ. 200 (2) రూ. 250 (3) రూ. 225 (4) రూ. 150

66. Production budget is prepared, integrating with

(1) number of operations (2) selling expenses budget
(3) sales budget for the budgeted period (4) administrative costs

ప్రొడక్షన్ బడ్జెట్‌ను, దేని సమన్వయంతో తయారు చేస్తారు ?

(1) ఉత్పత్తిలోని ప్రక్రియల సంఖ్య (2) అమ్మకం ఖర్చుల బడ్జెట్
(3) బడ్జెట్ కాలానికి గల అమ్మకం బడ్జెట్ (4) పరిపాలన వ్యయాలు

67. The purpose of providing de-escalation clause in contracts is to benefit

(1) the contractor in the event of prices increase in future.
(2) the contractee in the event of prices fall in future.
(3) neither the contractor nor contractee.
(4) the labourers.

కాంట్రాక్టులలో డి- ఎస్కలేషన్ క్లాజును ఎవరి ఉపయోగం కోసం పొందుపరుస్తారు ?

(1) భవిష్యత్తులో పెరిగే ధరలవల్ల కాంట్రాక్టరుకు
(2) భవిష్యత్తులో తగ్గే ధరలవల్ల కాంట్రాక్టీకి
(3) కాంట్రాక్టరు కాదు, కాంట్రాక్టీ కాదు
(4) శ్రామికులకు

68. If the estimated sales for the year ended 31-3-2016 is 40,000 units, estimated closing stock on 31-3-2016 is 4,000 units and estimated opening stock on 1-4-2015 is 3,000 units, what will be the estimated production for the year ?

(1) 40,000 units (2) 37,000 units (3) 41,000 units (4) 39,000 units

31-3-2016తో అంతమయ్యే సంవత్సరానికి అంచనా వేసిన అమ్మకాలు 40,000 యూనిట్లు; 31-3-2016న అంచనా కట్టిన ముగింపు సరుకు 4,000 యూనిట్లు, 1-4-2015న అంచనా కట్టిన ప్రారంభ సరుకు 3,000 యూనిట్లు. అయితే, ఆ సంవత్సరానికి అంచనా కట్టిన ఉత్పత్తి ఎంత ?

(1) 40,000 యూనిట్లు (2) 37,000 యూనిట్లు
(3) 41,000 యూనిట్లు (4) 39,000 యూనిట్లు

69. Depreciation causes

(1) inflow of cash (2) outflow of cash
(3) no effect on cash flow (4) decrease in working capital

తరుగుదల ప్రభావం వల్ల

(1) సంస్థ లోనికి నగదు ప్రవాహం (2) సంస్థ నుండి బయటకు నగదు ప్రవాహం
(3) నగదు ప్రవాహం ప్రభావితం కాదు (4) నిర్వహణ మూలధనంలో తగ్గుదల

70. The dividends received by a financial enterprise should be classified as cash flows on account of

(1) Investing activities (2) Financing activities
(3) Operating activities (4) Production activities

ఒక ఆర్థిక సంస్థ డివిడెండ్ల రూపంలో పొందిన నగదు ప్రవాహాన్ని దేనికింద చూపిస్తారు ?

(1) పెట్టుబడి కార్యకలాపాలు (2) ఫైనాన్సింగ్ కార్యకలాపాలు
(3) ఆపరేటింగ్ కార్యకలాపాలు (4) ఉత్పత్తి కార్యకలాపాలు

71. Cash received from customers ₹ 80,00,000
Cash paid to suppliers ₹ 10,00,000
Cash paid to employees ₹ 6,00,000
Taxes paid ₹ 30,00,000
Find out net operating cash flows.

(1) ₹ 70,00,000 (2) ₹ 64,000 (3) ₹ 50,000 (4) ₹ 34,00,000

ఖాతాదార్ల నుండి వచ్చిన నగదు రూ. 80,00,000; సప్లయ్‌దార్లకు చెల్లించిన నగదు రూ. 10,00,000; ఉద్యోగులకు చెల్లించిన నగదు రూ. 6,00,000; చెల్లించిన పన్నులు రూ. 30,00,000 నికర నిర్వహణ నగదు ప్రవాహాన్ని కనుగొనండి.

(1) రూ. 70,00,000 (2) రూ. 64,000 (3) రూ. 50,000 (4) రూ. 34,00,000

72. Current ratio = 5; Working capital = ₹ 1,50,000. Find out current liabilities.

(1) ₹ 30,000 (2) ₹ 37,500 (3) ₹ 75,000 (4) ₹ 1,12,500

ప్రస్తుత నిష్పత్తి = 5; నిర్వహణ మూలధనం = రూ. 1,50,000. ప్రస్తుత అప్పులను కనుగొనండి.

(1) రూ. 30,000 (2) రూ. 37,500 (3) రూ. 75,000 (4) రూ. 1,12,500

73. Gross profit ₹ 1,20,000; Gross Profit ratio = 20%. Find out sales.

(1) ₹ 24,00,000 (2) ₹ 12,00,000 (3) ₹ 6,00,000 (4) ₹ 3,00,000

స్థూల లాభం రూ. 1,20,000; స్థూల లాభ నిష్పత్తి = 20%; అమ్మకాల మొత్తాన్ని కనుగొనండి.

(1) రూ. 24,00,000 (2) రూ. 12,00,000 (3) రూ. 6,00,000 (4) రూ. 3,00,000

74. Stock turnover ratio = 5, Average stock = ₹ 5,00,000; Sales ₹ 30,00,000. Find out Gross Profit.
(1) ₹ 6,00,000 (2) ₹ 7,50,000 (3) ₹ 5,50,000 (4) ₹ 5,00,000
సరుకు టర్నోవర్ నిష్పత్తి = 5; సగటు సరుకు రూ. 5,00,000; అమ్మకాలు రూ. 30,00,000. స్థూల లాభాన్ని కనుగొనండి.
(1) రూ. 6,00,000 (2) రూ. 7,50,000 (3) రూ. 5,50,000 (4) రూ. 5,00,000

75. Quick assets are equal to current assets minus
(1) Current liabilities (2) Debtors
(3) Inventory (4) Prepaid expenses
శ్రీఘ్ర ఆస్తులనేవి, ప్రస్తుత ఆస్తుల నుండి దేనిని తీసివేస్తే వస్తుంది ?
(1) ప్రస్తుత ఋణబాధ్యతలు (2) ఋణగ్రస్తులు
(3) ఇన్వెంటరీ (4) ముందుగా చెల్లించిన ఖర్చులు

76. The word 'Statistics' when used in the sense of singular and plural convey the meaning in the order of
(1) Statistical methods and estimates (2) Numerical data and sample
(3) Estimates and sample (4) Statistical methods and numerical data
'స్టాటిస్టిక్స్' అనే పదాన్ని ఏకవచన, బహువచన రూపంలో వాడినప్పుడు, వాటి అర్థాలు వరుసగా
(1) గణాంక పద్ధతులు, అంచనాలు (2) సంఖ్యాత్మక దత్తాంశం, శాంపుల్
(3) అంచనాలు, శాంపుల్ (4) గణాంక పద్ధతులు, సంఖ్యాత్మక దత్తాంశం

77. There are 200 workers in factory A and 300 workers in factory B. Their mean wages per month are ₹ 9,000 and ₹ 9,500 respectively. What is the combined average of wages ?
(1) ₹ 10,000 (2) ₹ 9,300 (3) ₹ 9,500 (4) ₹ 9,800
ఫ్యాక్టరీ A లో 200 మంది, ఫ్యాక్టరీ B లో 300 మంది కార్మికులు పనిచేస్తున్నారు. వారి సగటు వేతనాలు నెలకు వరుసగా రూ. 9,000; రూ. 9,500. వారి ఉమ్మడి సగటు వేతనాలను కనుగొనండి.
(1) రూ. 10,000 (2) రూ. 9,300 (3) రూ. 9,500 (4) రూ. 9,800

78. In a distribution the values of mode and median are in the order of 60 and 58. Find out arithmetic mean.
ఒక విభాజనంలో బాహుళకం, మధ్యగతం విలువలు వరుసగా 60, 58. అయితే, అంక మధ్యమంను కనుగొనండి.
(1) 57 (2) 58 (3) 59 (4) 60

79. Calculate Karl Pearson's coefficient of correlation from the following values :

| | Series X | Series Y |
|---|---|---|
| No. of pairs of observations | 10 | 10 |
| Standard Deviation | 3.84 | 4.05 |
| Sum of products of deviations of X and Y series from their respective means | 112 | |

కింది విలువల నుండి కారల్ పియర్‌సన్ సహసంబంధ గుణకాన్ని కనుగొనండి.

| | శ్రేణులు X | శ్రేణులు Y |
|---|---|---|
| పరిశీలనల జతల సంఖ్య | 10 | 10 |
| ప్రామాణిక విచలనం | 3.84 | 4.05 |
| X, Y శ్రేణుల సంబంధిత సగటు నుండి తీసిన విచలనాల లబ్ధాల మొత్తం | 112 | |

(1) 0.76 (2) 0.72 (3) 0.85 (4) 0.072

80. Calculate Fisher's Price Index when Pasche's Price Index = 149.62 and Laspeyre's Price Index = 149.54.
పాషే ధరల సూచిక = 149.62, లాస్పెయర్స్ ధరల సూచీ = 149.54 అయినట్లయితే, ఫిషర్ ధరల సూచీని లెక్కించండి.
(1) 149.56 (2) 149.58 (3) 149.54 (4) 149.52

81. Calculate coefficient of Quartile Deviation, when $Q_1$ = 27.78, Median = 38.75 and $Q_3$ = 47.78.
చతుర్థాంశ విచలన గుణకం విలువను కింది వాటి సహాయంతో కనుగొనండి.
$Q_1$ = 27.78; మధ్యగతం = 38.75; $Q_3$ = 47.78.
(1) 0.121 (2) 0.265 (3) 0.145 (4) 0.132

82. If the values obtained from a time series data are
$\Sigma y = 356; \Sigma xy = -312; \Sigma x^2 = 168; N = 8$, determine the values of a and b in a linear equation by least squares method.
(1) 44.5 and –2.46 (2) 2.11 and –0.88 (3) 44.5 and –1.86 (4) 21 and –0.88
ఒక కాలశ్రేణుల నుండి పొందిన దత్తాంశ విలువలు : $\Sigma y = 356; \Sigma xy = -312; \Sigma x^2 = 168; N = 8$ అయినచో, a, b విలువలను సరళరేఖా పద్ధతిలో కనిష్ట వర్గాల పద్ధతి ప్రకారం కనుగొనండి.
(1) 44.5 మరియు – 2.46 (2) 2.11 మరియు – 0.88
(3) 44.5 మరియు – 1.86 (4) 21 మరియు – 0.88

83. Salary to a partner is chargeable under the head
(1) Income from other sources (2) Salaries
(3) Income from business (4) Income from profession
భాగస్వామికి చెల్లించే జీతాన్ని ఏ శీర్షిక కింద పన్ను విధిస్తారు ?
(1) ఇతర వనరుల నుండి ఆదాయం (2) జీతాలు
(3) వ్యాపారం నుండి ఆదాయం (4) వృత్తి నుండి ఆదాయం

84. Which of the following is deducted from salary income under Section 16 ?
(1) Professional tax (2) House rent allowance
(3) Travelling allowance (4) Standard deduction
కింది వాటిలో జీతం ఆదాయం నుండి సెక్షన్ 16 కింద దేనిని తగ్గిస్తారు ?
(1) వృత్తి పన్ను (2) ఇంటి అద్దె భత్యం
(3) ప్రయాణ భత్యం (4) ప్రామాణిక తగ్గింపు

85. What is the present income tax exemption limit for woman assessees ?
(1) ₹ 2,50,000 (2) ₹ 3,00,000 (3) ₹ 5,00,000 (4) ₹ 3,50,000
స్త్రీ అసెసీలకు ప్రస్తుతం ఉన్న ఆదాయం పన్ను మినహాయింపు పరిమితి ఎంత ?
(1) రూ. 2,50,000 (2) రూ. 3,00,000 (3) రూ. 5,00,000 (4) రూ. 3,50,000

86. Section 80 D of Income Tax Act is related to deduction in respect of
(1) Life Insurance Premium (2) Medical Insurance Premium
(3) Donations (4) Group Linked Insurance Premium
ఆదాయం పన్ను చట్టం లోని సెక్షన్ 80 D దేనికి సంబంధించిన తగ్గింపు ?
(1) జీవిత బీమా ప్రీమియం (2) ఆరోగ్య బీమా ప్రీమియం
(3) డొనేషన్లు (4) గ్రూప్ లింక్డ్ ఇన్సూరెన్సు ప్రీమియం

87. The taxable event in the case of Central Excise Duty is
(1) manufacture of excisable goods in India.
(2) sale of excisable goods in India.
(3) export of excisable goods from India.
(4) clearance of excisable goods from warehouse in India.
సెంట్రల్ ఎక్సైజ్ డ్యూటీకి సంబంధించి ఏ సందర్భంలో పన్ను విధిస్తారు ?
(1) భారతదేశంలో ఎక్సైజును విధించే వస్తువుల తయారీ.
(2) భారతదేశంలో ఎక్సైజును విధించే వస్తువుల అమ్మకం.
(3) భారతదేశం నుండి ఎక్సైజును విధించే వస్తువుల ఎగుమతి.
(4) భారతదేశంలోని గిడ్డంగి నుండి ఎక్సైజును విధించదగిన వస్తువుల క్లియరెన్సు.

88. What is the amount of VAT payable, if purchase price is ₹ 1,000; tax paid on purchase is at the rate of 10%; sale price is ₹ 1,800 and tax on sale price is at 12.5% ?
(1) ₹ 125 (2) ₹ 12.50 (3) ₹ 100 (4) ₹ 325
కొనుగోలు ధర రూ. 1,000; కొనుగోలుపై చెల్లించిన పన్ను రేటు 10%; అమ్మకం ధర రూ. 1,800; అమ్మకంపై చెల్లించిన పన్ను రేటు 12.5%. చెల్లించాల్సిన వ్యాట్ ఎంత ?
(1) రూ. 125 (2) రూ. 12.50 (3) రూ. 100 (4) రూ. 325

89. The present rate of service tax in India is
భారతదేశంలో ప్రస్తుతం అమలులో ఉన్న సేవా పన్ను రేటు
(1) 12.36% (2) 14.5% (3) 14.42% (4) 12%

90. What is the cost inflation index for the Financial year 2014-15 ?
2014-15 ఆర్థిక సంవత్సరానికి వ్యయ ద్రవ్యోల్బణ సూచీ ఎంత ?
(1) 939 (2) 1024 (3) 852 (4) 1042

91. The trade activity which involves import of goods from foreign countries with a view to re-exporting them is known as
(1) Export trade (2) Internal trade
(3) Import trade (4) Entrepot trade
విదేశాలకు తిరిగి ఎగుమతిచేసే ఉద్దేశంతో దిగుమతి చేసుకునే వర్తక కార్యకలాపాన్ని ఏమంటారు ?
(1) ఎగుమతి వర్తకం (2) అంతర్గత వర్తకం
(3) దిగుమతి వర్తకం (4) మారు వర్తకం

92. In joint Hindu family firm, who has the right to manage it ?
(1) All the members of the family (2) Only the majors of the family
(3) Only Karta of the family (4) Only the male members of the family
సమిష్టి హిందూ కుటుంబ సంస్థ నిర్వహణను చేసే హక్కు ఎవరికి ఉంటుంది ?
(1) కుటుంబ సభ్యులందరికీ (2) కుటుంబంలోని మేజర్లకు మాత్రమే
(3) కుటుంబంలోని కర్తకు మాత్రమే (4) కుటుంబంలోని పురుష సభ్యులకు మాత్రమే

93. The "relation between persons who have agreed to share the profits of a business carried on by all or any of them acting for all" is known as
(1) Joint Hindu Family (2) Joint Stock Company
(3) Partnership (4) Partnership Firm
వ్యాపార లాభాలను పంచుకునేందుకు వ్యక్తుల మధ్య ఒప్పందం ద్వారా ఏర్పడిన సంబంధంతో అందరూగాని లేదా అందరిలో ఎవరైనాగాని చేసే వ్యాపారాన్ని ఏమంటారు ?
(1) సమిష్టి హిందూ కుటుంబం (2) జాయింట్ స్టాక్ కంపెనీ
(3) భాగస్వామ్యం (4) భాగస్వామ్య సంస్థ

94. Who said, "Commerce is the sum total of those processes which are engaged in the removal of hindrances of persons, place and time in the exchange of Commodities" ?

(1) Wilkinson (2) Davidson (3) Ferguson (4) Stephenson

"వస్తువుల వినిమయంలో ఉండే వివిధ ప్రక్రియలకు సంబంధించి ఉండే యాపత్తు వ్యక్తుల, ప్రాంత, కాల అవరోధాలను తొలగించే కార్యకలాపాన్ని వాణిజ్యం" అని ఎవరు అన్నారు ?

(1) విల్‌కిన్‌సన్ (2) డేవిడ్‌సన్ (3) ఫెర్గుసన్ (4) స్టీఫెన్‌సన్

95. According to Companies Act, 2013, a private company can have a maximum members of

కంపెనీల చట్టం, 2013 ప్రకారం ఒక ప్రయివేట్ కంపెనీలో ఉండే గరిష్ఠ సభ్యుల సంఖ్య

(1) 100 (2) 150 (3) 200 (4) 250

96. "Management is the art of getting things done through and with people in formally organized groups." Whose definition is this ?

(1) Peter F. Drucker (2) Chester Barnard
(3) E.F.L. Brech (4) Harold Koontz

"ప్రజలను అధికారిక సమూహాలుగా వ్యవస్థీకరించి వారి ద్వారా, వారిచేత పనులను చేయించే కళయే నిర్వహణ" అని నిర్వహణను నిర్వచించినది ఎవరు ?

(1) పీటర్ ఎఫ్. డ్రక్కర్ (2) చెస్టర్ బెర్నార్డ్ (3) ఇ.ఎఫ్.ఎల్. బ్రెక్ (4) హెరల్డ్ కూన్జ్

97. The principle of management which refers to harmony and mutual understanding among the members of an organization is known as

(1) Unity of command (2) Unity of direction
(3) Esprit de corps (4) Discipline

ఒక వ్యవస్థలోని సభ్యుల మధ్య సామరస్యం, పరస్పర అవగాహనను తెలిపే నిర్వహణ సూత్రం ఏది ?

(1) ఆజ్ఞా ఏకత్వం (2) నిర్దేశకతా ఏకత్వం
(3) ఎస్ప్రిట్ డి కార్ప్స్ (4) క్రమశిక్షణ

98. The management function of organizing is related to

(1) the process of establishing harmonious authority-responsibility relationships among the members.
(2) the process of determination of objectives and forecasting a course of action.
(3) guiding, supervising and motivating people to attain desired targets.
(4) setting standards for measuring work performance.

నిర్వహణ విధులలోని 'వ్యవస్థీకరణం' అనేది

(1) సభ్యుల మధ్య సామరస్యపు అధికారం - బాధ్యత సంబంధాలను ఏర్పరిచే ప్రక్రియ
(2) ధ్యేయాలను నిర్ణయించి, దానికి ఒక కార్యాచరణను రూపకల్పన చేసే ప్రక్రియ
(3) నిర్ణయించుకున్న లక్ష్యాలను సాధించేందుకు ప్రజలను మార్గ నిర్దేశనం చేయడం, పర్యవేక్షించడం మరియు ప్రేరేపించడం
(4) పని తీరును కొలిచేందుకు ప్రమాణాలను నిర్ణయించడం

99. The skills of manager include

(1) technical skills
(2) human and technical skills
(3) technical and conceptual skills
(4) technical, human and conceptual skills

నిర్వాహకులకు ఉండాల్సిన నైపుణ్యాలు

(1) సాంకేతిక నైపుణ్యాలు
(2) మానవ సంబంధిత సాంకేతిక నైపుణ్యాలు
(3) సాంకేతిక, భావనాత్మక నైపుణ్యాలు
(4) సాంకేతిక, మానవ సంబంధిత, భావనాత్మక నైపుణ్యాలు

100. Administration is concerned with

(1) determination of objectives and policies
(2) implementation of policies
(3) organizing function
(4) lower level function

అడ్మినిస్ట్రేషన్ అనేది దేనికి సంబంధించింది ?

(1) ధ్యేయాలను, విధానాలను నిర్ణయించడం
(2) విధానాలను అమలు చేయడం
(3) వ్యవస్థీకృత విధి
(4) కింది స్థాయి విధి

101. The quantity demanded of a commodity in response to a change in the price of a related goods is known as

(1) price demand
(2) income demand
(3) cross demand
(4) inelastic demand

సంబంధిత వస్తువుల ధరలో వచ్చిన మార్పుకు ప్రతిగా ఒక వస్తువుకు కలిగే డిమాండ్ పరిమాణాన్ని ఏమంటారు ?

(1) ధర డిమాండ్
(2) ఆదాయ డిమాండ్
(3) జాత్యంతర డిమాండ్
(4) అవ్యాకోచత్వ డిమాండ్

102. A product with limited number of substitutes enjoys

(1) elastic demand
(2) inelastic demand
(3) unitary demand
(4) abnormal demand

ఒక వస్తువుకు పరిమితంగా ప్రత్యామ్నాయ వస్తువులు ఉంటే, ఆ వస్తువుకు కల్గే డిమాండ్

(1) వ్యాకోచత్వ డిమాండ్
(2) అవ్యాకోచత్వ డిమాండ్
(3) యూనిటరీ డిమాండ్
(4) అసాధారణ డిమాండ్

103. The income arrived at by deducting depreciation from the total incomes received by factors of production of a country is known as

(1) gross national income
(2) net national income
(3) disposable income
(4) real national income

ఒక దేశ ఉత్పత్తి కారకాలు పొందిన మొత్తం ఆదాయాల నుండి తరుగుదలను తీసివేయగా వచ్చే దానిని ఏమంటారు ?

(1) స్థూల జాతీయ ఆదాయం
(2) నికర జాతీయ ఆదాయం
(3) వ్యయార్హ ఆదాయం
(4) వాస్తవిక జాతీయ ఆదాయం

**104.** An isoquant never touches X axis or Y axis because
(1) one of the two inputs are required to produce a given product.
(2) none of the two inputs are required to produce a given product.
(3) both inputs are required to produce a given product.
(4) no relation between the two inputs to produce a given product.
'ఐసోక్వంట్' X అక్షాంశాన్ని గాని, Y అక్షాంశాన్ని గాని తాకదు, ఎందుకనగా
(1) ఒకానొక వస్తువును తయారు చేయడానికి రెండు ఉత్పాదకాలలో ఒకటి మాత్రమే అవసరమవ్వడం.
(2) ఒకానొక వస్తువును ఉత్పత్తి చేయడానికి ఆ రెండు ఉత్పాదకాల అవసరం లేకుండడం.
(3) ఒకానొక వస్తువును ఉత్పత్తి చేయడానికి రెండు ఉత్పాదకాల అవసరం ఉండడం.
(4) ఒకానొక వస్తువు ఉత్పత్తికి రెండు ఉత్పాదకాల మధ్య ఎలాంటి సంబంధం లేకుండటం.

**105.** When the cross elasticity of demand of monopolist's product is zero, then it is known as
(1) Pure Monopoly (2) Oligopoly
(3) Public Monopoly (4) Natural Monopoly
ఏక స్వామ్యదారుని వస్తువు యొక్క జాత్యంతర డిమాండ్ వ్యాకోచత్వం సున్నా అయినప్పుడు, దానిని ఏమంటారు ?
(1) శుద్ధ గుత్తాధిపత్యం (2) పరిమిత స్వామ్యం
(3) సార్వజనిక గుత్తాధిపత్యం (4) సహజ గుత్తాధిపత్యం

**106.** Identify the contract formed on the basis of formation.
(1) Valid contract (2) Void contract
(3) Implied contract (4) Executory contract
కాంట్రాక్టు రూపకల్పన ఆధారంగా ఏర్పడిన కాంట్రాక్టును కింది వాటిలో గుర్తించండి.
(1) సక్రమమైన కాంట్రాక్టు (2) చెల్లని కాంట్రాక్టు
(3) ప్రచ్ఛన్న కాంట్రాక్టు (4) అమలు చేయవలసిన కాంట్రాక్టు

**107.** If two parties make identical offers with each other, in ignorance of each other's offer, then it is known as
(1) Counter offer (2) General offer (3) Specific offer (4) Cross offer
కాంట్రాక్టులోని రెండు పార్టీలు ఒకరికి తెలియకుండా మరిఒకరు, ఒకరికొకరు ప్రతిపాదనలు చేసుకుంటే, అలాంటి ప్రతిపాదనను ఏమంటారు ?
(1) ఎదురు ప్రతిపాదన (2) సాధారణ ప్రతిపాదన
(3) నిర్దిష్ట ప్రతిపాదన (4) క్రాస్ ప్రతిపాదన

**108.** Which one of the following agreements is a valid agreement ?
(1) Agreement in restraint of trade
(2) Agreement by way wager
(3) Agreement giving rise to rights and obligations
(4) Agreement allowing a minor for getting married
కింది వాటిలో ఏది సక్రమమైన ఒప్పందం ?
(1) వ్యాపారాన్ని నిరోధించే ఒప్పందం
(2) జూదపూర్వకమైన ఒప్పందం
(3) హక్కులు, బాధ్యతలకు అవకాశం కల్పించే ఒప్పందం
(4) మైనర్ వివాహం చేసుకునేందుకు వీలుకల్పించే ఒప్పందం

109. Section 18 of the Indian Contract Act is related to

(1) Misrepresentation (2) Fraud

(3) Undue influence (4) Coercion

భారత కాంట్రాక్టు చట్టంలోని సెక్షన్ 18 దేనికి సంబంధించింది ?

(1) అసత్య వర్ణనం (2) మోసం (3) అనుచిత ప్రభావం (4) బల ప్రయోగం

110. Agreement enforceable by law at the option of one party only is known as

(1) Void agreement (2) Void contract

(3) Voidable contract (4) Valid contract

అగ్రిమెంటులో ఒక పార్టీ మాత్రమే దానిని అమలు చేసేందుకు చట్ట ప్రకారం వీలున్న దానిని ఏమంటారు ?

(1) చెల్లని అగ్రిమెంటు (2) చెల్లని కాంట్రాక్టు

(3) చెల్లకూడని కాంట్రాక్టు (4) సక్రమమైన కాంట్రాక్టు

111. Under Sale of Goods Act, the term goods includes

(1) Actionable claims

(2) Legal tender money

(3) Every kind of movable property

(4) Every kind of movable and immovable properties

వస్తు విక్రయ చట్టం ప్రకారం, వస్తువులు అనే పదంలో చేరేది ఏది ?

(1) వ్యాజ్య సముపార్జన హక్కులు (2) చట్టబద్ధమైన ద్రవ్యం

(3) ప్రతి చరాస్తినూ (4) ప్రతి చర, స్థిరాస్తినూ

112. The law of Sale of Goods come into existence with effect from

వస్తు విక్రయ చట్టం ఎప్పటి నుండి అమలు లోనికి వచ్చింది ?

(1) 1-4-1930 (2) 1-7-1930 (3) 1-9-1930 (4) 1-11-1930

113. The breach of warranty in the Sale of Goods Act, gives a rise to

(1) a right to reject goods (2) a claim for damages

(3) avoid the contract (4) treat as a breach of condition

వస్తు విక్రయ చట్టంలోని వారంటీ భంగం దేనికి దారితీస్తుంది ?

(1) వస్తువులను తిరస్కరించేందుకు (2) నష్ట పరిహారాన్ని పొందేందుకు

(3) కాంట్రాక్టును తప్పించుకునేందుకు (4) షరతు ఉల్లంఘనంగా భావించేందుకు

114. The term of a member of District Forum shall be

(1) 4 years or 62 years of age, whichever is earlier.

(2) 5 years or 62 years of age, whichever is earlier.

(3) 3 years or 62 years of age, whichever is earlier.

(4) 5 years or 65 years of age, whichever is earlier.

జిల్లా ఫోరం సభ్యుని పదవీ కాలం

(1) 4 సంవత్సరాలు లేదా 62 సంవత్సరాల వయస్సు, ఏది ముందైతే అది.

(2) 5 సంవత్సరాలు లేదా 62 సంవత్సరాల వయస్సు, ఏది ముందైతే అది.

(3) 3 సంవత్సరాలు లేదా 62 సంవత్సరాల వయస్సు, ఏది ముందైతే అది.

(4) 5 సంవత్సరాలు లేదా 65 సంవత్సరాల వయస్సు, ఏది ముందైతే అది.

**115.** According to Companies Act, 2013, the Annual General Meeting of a company shall be held within

(1) 18 months from the date of its incorporation
(2) 9 months from the closure of its first financial year
(3) 10 months from the closure of its first financial year
(4) 12 months from the closure of its first financial year

కంపెనీల చట్టం, 2013 ప్రకారం కంపెనీ తన మొదటి వార్షిక సమావేశాన్ని ఎప్పటిలోగా నిర్వహించాలి ?

(1) నమోదైన నాటి నుండి 18 నెలలు
(2) మొదటి ఆర్థిక సంవత్సరం ముగింపు నాటి నుండి 9 నెలలు
(3) మొదటి ఆర్థిక సంవత్సరం ముగింపు నాటి నుండి 10 నెలలు
(4) మొదటి ఆర్థిక సంవత్సరం ముగింపు నాటి నుండి 12 నెలలు

**116.** Which of the following documents give powers to the Directors of the company to conduct its business ?

(1) Memorandum of Association
(2) Prospectus
(3) Articles of Association
(4) Certificate of Company's Registration

కంపెనీ కార్యకాలాలను నిర్వహించేందుకు డైరెక్టర్లకు అధికారాలను ఇచ్చే పత్రం ఏది ?

(1) సంస్థాపన పత్రం (2) పరిచయ పత్రం
(3) నియమావళి (4) కంపెనీ నమోదు ధృవ పత్రం

**117.** What is the minimum number of Directors to be there at present on the board of a public company ?

ప్రస్తుతం పబ్లిక్ కంపెనీ బోర్డులో ఉండవలసిన కనీస డైరెక్టర్ల సంఖ్య ఎంత ?

(1) 2 (2) 5 (3) 7 (4) 3

**118.** No company shall appoint any person as Managing Director whose age is below

(1) 18 years (2) 21 years (3) 25 years (4) 30 years

ఏ కంపెనీ కూడా దాని మేనేజింగ్ డైరెక్టరుగా ఎంత వయస్సులోపు ఉన్న వారిని నియమించకూడదు ?

(1) 18 సంవత్సరాలు (2) 21 సంవత్సరాలు
(3) 25 సంవత్సరాలు (4) 30 సంవత్సరాలు

**119.** A general meeting of a company may be called usually by giving not less than

(1) clear 7 days' notice (2) clear 14 days' notice
(3) clear 21 days' notice (4) clear 28 days' notice

సాధారణంగా ఒక కంపెనీ సాధారణ సమావేశాన్ని ఏర్పాటు చేయడానికి ఎన్ని రోజుల ముందు నోటీసు ఇవ్వాలి ?

(1) స్పష్టంగా 7 రోజులు (2) స్పష్టంగా 14 రోజులు
(3) స్పష్టంగా 21 రోజులు (4) స్పష్టంగా 28 రోజులు

120. Under what Section of the Companies Act, 2013, a company may be wound-up voluntarily ?
కంపెనీల చట్టం, 2013 ప్రకారం ఒక కంపెనీని ఏ సెక్షన్ కింద స్వచ్ఛందంగా పరిసమాప్తి చేస్తారు ?
(1) 301 (2) 302 (3) 303 (4) 304

121. The remuneration payable to the auditor is decided in
(1) Statutory meeting (2) General meeting
(3) Extraordinary meeting (4) Emergency meeting
ఆడిటర్‌కు చెల్లించాల్సిన పారితోషికాన్ని ఏ సమావేశంలో నిర్ణయిస్తారు ?
(1) శాసనాత్మక సమావేశం (2) సాధారణ సమావేశం
(3) అసాధారణ సమావేశం (4) అత్యవసర సమావేశం

122. Auditing is concerned with
(1) recording transactions in books of account with the help of vouchers.
(2) preparation of final accounts in consultation with book-keeper.
(3) correcting the mistakes committed in books of account.
(4) critical examination of books of account on the basis evidence.
ఆడిటింగ్ అనేది దేనికి సంబంధించినది ?
(1) వోచర్ల సహాయంతో ఖాతా పుస్తకాలలో వ్యవహారాలను రాయడం.
(2) బుక్ కీపర్ సహాయంతో ముగింపు లెక్కలను తయారు చేయడం.
(3) ఖాతా పుస్తకాలలో చేసిన తప్పులను సరిదిద్దడం.
(4) పత్ర సహిత ఆధారంతో ఖాతా పుస్తకాలను విమర్శనాత్మకంగా పరిశీలించడం.

123. Who appoints the auditor of a Government company ?
(1) Board of Directors
(2) The Institute of Chartered Accountants of India
(3) Ministry of Corporate Affairs
(4) Comptroller and Auditor General of India
గవర్నమెంటు కంపెనీ ఆడిటర్‌ను ఎవరు నియమిస్తారు ?
(1) డైరక్టర్ల బోర్డు
(2) ది ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఛార్టర్డ్ అకౌంటెంట్స్ ఆఫ్ ఇండియా
(3) మినిస్ట్రీ ఆఫ్ కార్పొరేట్ అఫైర్స్
(4) కాంప్ట్రోలర్ అండ్ ఆడిటర్ జనరల్ ఆఫ్ ఇండియా

124. Which of the following is not the objective of internal check ?
(1) To fix the responsibility of individuals
(2) To minimize the errors and frauds
(3) To keep the accounts and procedures under the control of an individual
(4) To facilitate the early preparation of final accounts
కింది వాటిలో అంతర్గత తనిఖీ ఉద్దేశం కానిది ఏది ?
(1) వ్యక్తుల బాధ్యతలను నిర్ణయించడం
(2) తప్పులను, మోసాలను తగ్గించడం
(3) ఒకే వ్యక్తి అజమాయిషీలో అకౌంట్స్, విధానాలను ఉంచడం
(4) ముగింపు లెక్కలను త్వరగా తయారు చేసేందుకు వీలు కల్పించడం

**125.** Which of the following is not correct ?

(1) Audit plan precedes audit programme.
(2) The job of the auditor is to ascertain the arithmetical accuracy of books of account.
(3) Verification of assets also includes their proper valuation.
(4) Vouching is done to know the authenticity of entries made in the books of account.

కింది వాటిలో ఏది సరైంది కాదు ?

(1) ఆడిట్ కార్యక్రమానికి ముందు ఆడిట్ ప్లాన్ ఉంటుంది.
(2) ఖాతా పుస్తకాల అంకగణిత ఖచ్చితత్వాన్ని కనుగొనడమే ఆడిటర్ విధి.
(3) ఆస్తుల నిరూపణంలో వాటి సరియైన విలువ కట్టడం కూడా ఉంటుంది.
(4) ఖాతా పుస్తకాలలో రాసిన పద్దుల వాస్తవికతను వోచర్ల ద్వారా సరిచూడడం.

**126.** Which of the following is a non-banking financial institution ?

(1) State Co-operative Bank (2) Rural Bank
(3) National Housing Bank (4) Scheduled Bank

కింది వాటిలో బ్యాంకింగేతర సంస్థ ఏది ?

(1) స్టేట్ కో-ఆపరేటివ్ బ్యాంకు (2) గ్రామీణ బ్యాంకు
(3) జాతీయ హౌజింగ్ బ్యాంకు (4) షెడ్యూల్డ్ బ్యాంకు

**127.** The market which is concerned with Government and Semi-Government securities is called

(1) Capital market (2) Money market
(3) Gilt-edged market (4) National market

ప్రభుత్వ, సెమీ - గవర్నమెంట్ సెక్యూరిటీల మార్కెట్‌ను ఏమంటారు ?

(1) మూలధన మార్కెట్ (2) ద్రవ్య మార్కెట్
(3) గిల్ట్ - ఎడ్జ్‌డ్ మార్కెట్ (4) జాతీయ మార్కెట్

**128.** Indian financial system comprises

(1) financial institutions, financial instruments, financial services and capital market.
(2) financial markets, financial instruments, capital market and money market.
(3) financial instruments, financial services, banking institutions and money market.
(4) financial institutions, financial markets, financial instruments and financial services.

భారత విత్త వ్యవస్థలోని అంతర్భాగాలు :

(1) విత్త సంస్థలు, విత్త ఇనుస్ట్రుమెంట్స్, విత్త సేవలు, మూలధన మార్కెట్.
(2) విత్త మార్కెట్‌లు, విత్త ఇనుస్ట్రుమెంట్స్, మూలధన మార్కెట్, ద్రవ్య మార్కెట్.
(3) విత్త ఇనుస్ట్రుమెంట్స్, విత్త సేవలు, బ్యాంకింగ్ సంస్థలు, ద్రవ్య మార్కెట్.
(4) విత్త సంస్థలు, విత్త మార్కెట్‌లు, విత్త ఇనుస్ట్రుమెంట్స్, విత్త సేవలు.

**129.** The statutory bodies which regulate the Indian financial system are

(1) RBI and SEBI only (2) RBI, SEBI and IRDA
(3) SBI, IRDA and RBI (4) RBI, SBI and SEBI

భారత విత్త వ్యవస్థను నియంత్రించే చట్టబద్ధమైన సంస్థలు :

(1) RBI మరియు SEBI మాత్రమే (2) RBI, SEBI మరియు IRDA
(3) SBI, IRDA మరియు RBI (4) RBI, SBI మరియు SEBI

**130.** NSE was established in

(1) July, 1992 (2) August, 1992
(3) October, 1992 (4) November, 1992

NSE ని ఎప్పుడు ప్రారంభించారు ?

(1) జూలై, 1992 (2) ఆగస్టు, 1992
(3) అక్టోబర్, 1992 (4) నవంబర్, 1992

**131.** Which Section of the Banking Regulation Act, 1949 defines the term "Banking" ?

"బ్యాంకింగ్" అనే పదాన్ని బ్యాంకింగ్ రెగ్యులేషన్ చట్టం, 1949 లోని ఏ సెక్షన్ నిర్వచించింది ?

(1) 2(a) (2) 3(b) (3) 4(a) (4) 5(b)

**132.** Which system of banking is concerned with mobilization of funds in the form of deposits and lending them for a short period ?

(1) Unit banking (2) Deposit banking
(3) Mixed banking (4) Investment banking

డిపాజిట్ల రూపంలో నిధులను సమీకరించి, స్వల్పకాలిక ఋణాలుగా ఇచ్చే బ్యాంకింగ్ వ్యవస్థ

(1) యూనిట్ బ్యాంకింగ్ (2) డిపాజిట్ బ్యాంకింగ్
(3) మిశ్రమ బ్యాంకింగ్ (4) పెట్టుబడి బ్యాంకింగ్

**133.** The validity period of a cheque is

(1) 6 months (2) 3 months (3) 4 months (4) 2 months

చెక్కు చెల్లుబాటు అయ్యే కాల పరిమితి

(1) 6 నెలలు (2) 3 నెలలు (3) 4 నెలలు (4) 2 నెలలు

**134.** General insurance covers

(1) Fire insurance only
(2) Marine insurance and Fire insurance only
(3) Health, Fire and Marine insurance
(4) Health, Fire, Marine and Life insurance

సాధారణ బీమాలో యేవేవి ఉంటాయి ?

(1) అగ్ని బీమా మాత్రమే (2) సముద్ర బీమా, అగ్ని బీమా మాత్రమే
(3) ఆరోగ్య, అగ్ని, సముద్ర బీమా (4) ఆరోగ్య, అగ్ని, సముద్ర, జీవిత బీమా

**135.** The IRDA Act was enacted on the recommendations of

(1) Narasimham Committee (2) Malhotra Committee
(3) J.R. Varma Committee (4) Pherwani Committee

IRDA చట్టాన్నివెవరి సిఫార్సుల మేరకు చేయడమైంది ?

(1) నరసింహం కమిటీ (2) మల్‌హోత్రా కమిటీ
(3) J.R. వర్మ కమిటీ (4) ఫెర్‌వానీ కమిటీ

**136.** How many types of Data Types that the MS-Access can have ?

MS-Access లో ఎన్ని రకాల Data types ఉండవచ్చు ?

(1) 8 (2) 9 (3) 10 (4) 7

**137.** The brain of any computer system is

(1) Control unit (2) ALU (3) CPU (4) Memory

ఏ కంప్యూటర్ సిస్టమ్‌కైనా దేనిని మెదడుగా భావిస్తారు ?

(1) కంట్రోల్ యూనిట్ (2) ALU (3) CPU (4) మెమరీ

**138.** Which of the following is known as "Father Computer" ?

(1) Super computer (2) Mainframe computer

(3) Mini computer (4) Micro computer

కింది వాటిలో "ఫాదర్ కంప్యూటర్" అని దేనిని అంటారు ?

(1) సూపర్ కంప్యూటర్ (2) మెయిన్‌ఫ్రేమ్ కంప్యూటర్

(3) మినీ కంప్యూటర్ (4) మైక్రో కంప్యూటర్

**139.** Which of the following is used to specify the location where 'DOS' looks when using a command ?

కింది వాటిలో కమాండ్‌ను వాడినప్పుడు DOS looks లొకేషన్‌ను చూపేందుకు దేనిని ఉపయోగిస్తారు ?

(1) DIR (2) Type

(3) Path (4) Removing Directory

**140.** DIR command is used to

(1) display a list of files in a Directory

(2) display content of files in a Directory

(3) display type of files in a Sub-directory

(4) display type of programs in a Sub-directory

DIR కమాండ్‌ను దేనికి వాడుతారు ?

(1) డైరెక్టరీ లోని లిస్ట్ ఆఫ్ ఫైల్స్ ను చూపేందుకు

(2) డైరెక్టరీ లోని ఫైల్స్ కంటెంట్‌ను చూపేందుకు

(3) సబ్ డైరెక్టరీ లోని టైప్ ఆఫ్ ఫైల్స్ ను చూపేందుకు

(4) సబ్ డైరెక్టరీ లోని టైప్ ఆఫ్ ప్రోగ్రాంస్ ను చూపేందుకు

**141.** In the Operating System, the task bar is located on the

(1) top of the Desktop (2) bottom edge of the Desktop

(3) middle of the Desktop (4) right top of the Desktop

ఆపరేటింగ్ సిస్టమ్‌లో టాస్క్ బార్ ఉండేది

(1) డెస్క్ టాప్ పై భాగంలో (2) డెస్క్ టాప్ కింది అంచు భాగాన

(3) డెస్క్ టాప్ మధ్యలో (4) డెస్క్ టాప్ కుడి ప్రక్కన పైభాగంలో

**142.** Which of the following is not an Operating System ?

కింది వాటిలో ఏది ఆపరేటింగ్ సిస్టమ్ కాదు ?

(1) Windows (2) UNIX (3) LINUX (4) MS-Office

**143.** Which command is used to open a blank file ?

బ్లాంక్ ఫైల్‌ను తెరిచేందుకు ఏ కమాండ్‌ను వాడుతారు ?

(1) Ctrl + O (2) Ctrl + N (3) Ctrl + X (4) Ctrl + V

144. What symbol is used to enter number as text ?
(1) Single quote (2) Double quote (3) Is equal to (4) Plus
నంబర్‌ను టెక్స్ట్ గా ఎంటర్ చేయడానికి ఏ 'సింబల్' ను వాడుతారు ?
(1) సింగిల్ కోట్ (2) డబుల్ కోట్
(3) ఈజ్ ఈక్వల్ టు (4) ప్లస్

145. How many sheets are there in Excel by default ?
ఎక్సెల్ లో బై డిఫాల్ట్ ఎన్ని షీట్లు ఉంటాయి ?
(1) 2 (2) 3 (3) 4 (4) 5

146. Which of the following text characteristics are controlled by the slide master ?
(1) Font type only (2) Size and font type only
(3) Colour and font type only (4) Font type, size and colour
కింది టెక్స్ట్ లక్షణాలలో స్లైడ్ మాస్టర్ వేటిని నియంత్రిస్తుంది ?
(1) ఫాంట్ టైప్‌ను మాత్రమే (2) సైజ్, ఫాంట్ టైప్ మాత్రమే
(3) కలర్, ఫాంట్ టైప్ మాత్రమే (4) ఫాంట్ టైప్, సైజ్, కలర్

147. PPP stands for
(1) Point-to-Point Protocol (2) Point-by-Point Protocol
(3) Point-for-Point Protocol (4) Point-on-Point Protocol
PPP ని విస్తరించినట్లయితే
(1) పాయింట్ – టు – పాయింట్ ప్రోటోకాల్ (2) పాయింట్ – బై – పాయింట్ ప్రోటోకాల్
(3) పాయింట్ – ఫర్ – పాయింట్ ప్రోటోకాల్ (4) పాయింట్ – ఆన్ – పాయింట్ ప్రోటోకాల్

148. The world wide web is not based on the following technologies :
(1) HTML (2) HTTP
(3) HTPP (4) Web servers and Web browsers
వరల్డ్ వైడ్ వెబ్ అనేది కింది టెక్నాలజీలలో దేనిపై ఆధారపడి లేదు ?
(1) HTML (2) HTTP
(3) HTPP (4) వెబ్ సర్వర్లు, వెబ్ బ్రౌజర్లు

149. E-commerce is not suitable for
(1) Sale/purchase of branded clothes (2) Sale/purchase of mobiles/phones
(3) Sale/purchase of jewellery (4) Online job searching
కింది వాటిలో ఇ-కామర్సు దేనికి అనువుగా ఉండదు ?
(1) బ్రాండెడ్ దుస్తుల అమ్మకం / కొనుగోలు (2) మొబైల్‌లు, ఫోన్ల అమ్మకం / కొనుగోలు
(3) ఆభరణాల అమ్మకం / కొనుగోలు (4) ఆన్‌లైన్ లో ఉద్యోగ అన్వేషణ

150. Which method of payment is not suitable for online transactions ?
(1) Debit card (2) Credit card (3) Net banking (4) Cheque
ఆన్ లైన్ వ్యవహారాలకు కింది చెల్లింపు పద్ధతులలో ఏది అనువైనది కాదు ?
(1) డెబిట్ కార్డు (2) క్రెడిట్ కార్డు (3) నెట్ బ్యాంకింగ్ (4) చెక్కు